




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 48 | వెల : 4 | శుక్రవారం 31 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

## 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

**ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్**
**నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్**
**ఏటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం**

**వాషింగ్టన్,జనవరి30:** అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు.



గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది.

### తొక్కిసలాట ఘటనతో

# ప్రభుత్వం అప్రమత్తం

**కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం**
**మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు**



**ప్రయాగరాజ్,జనవరి30:** ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇంలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు.

### బీఆర్ఎస్ కార్పొరేటర్ల

# అరెస్టు అక్రమం

**: కేటీఆర్**



**హైదరాబాద్,జనవరి30:** జీహెచ్ ఎంసీ పాలకమండలి సమావేశంలో హైదరా బాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టినందుకు బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్టు చేయడం దుర్మార్గం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరానికి నిధులు ఇవ్వడం లేదని కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకి గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం పెట్టిన బడ్జెట్ నిధులను కనీసం కూడా ఖర్చు చేయకుండా.. మరోసారి అవే కాగితాలపైన అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్

### మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్,

## సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్,జనవరి30:** జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల .

# నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

## ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి30:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారం భం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దే శించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసం గిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు




హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిల పక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెం టుకు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే.

# అభివృద్ధికి నిధులు అడిగితే అరెస్టు చేస్తారా

**: హరీశ్‌రావు**




**హైదరాబాద్,జనవరి30:** జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల అక్రమ అరెసులను తీవ్రంగా ఖండిస్తు న్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం నిధులు ఇవ్వాలని అడిగితే అరెస్టులు చేస్తారా? అని కాంగ్రెస్ సర్కార్‌పై మండి పడ్డారు. రాష్ట్రా నికి గుండె కాయ లాంటి హైదరాబాద్ నగరా న్ని నిర్లక్ష్యం చేస్తున్న మీ వైఖరిని నిలదీస్తే మార్షల్స్‌తో కార్పొరేటర్లను బడ్జెట్ కౌన్సిల్ నుంచి బయటికి పంపిస్తారా? అని రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బడ్జెట్ మీద ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదిస్తున్నట్లు ప్రకటించడం అప్రజాస్వామికం. మీ నిరంకుశ వైఖరికి ఇది మరో నిదర్శనం. ప్రజల తరుపున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతు నొక్కాలని చూస్తే సహించేది లేదు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### జాతిపితకు రాష్ట్రపతి

## ప్రధాని నివాళి

**రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు**



**న్యూఢిల్లీ,జనవరి30:** జాతిపిత, స్వాతంత్య సమరయోధుడు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళులర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు.

### విద్యాసంస్థల్లో దివ్యాంగులకు

# 5 శాతం రిజర్వేషన్లు




**హైదరాబాద్,జనవరి30:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు.ఐజీటీజీ ఒణణజీసలిజీ : సైలెంట్ గా సెట్ చేస్తున్న కాజల్ అగర్వాల్.. లైనప్ మాములుగా లేదుదివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు.

### శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు

# బాంబు బెదిరింపు




**హైదరాబాద్,జనవరి30 :**హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ బెదిరింపులు కావడం కలకలం రేపింది. ఓ ఆగంతకుడు సైబరాబాద్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ఎయిర్‌పోర్ట్‌లో బాంబు ఉందంటూ హెచ్చరించాడు. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. కాగా, ఈ బాంబు బెదిరింపు కాల్ ఫేక్ అని తేలింది. కామారెడ్డికి చెందిన ఓ వ్యక్తి ఈ కాల్ చేసినట్టు గుర్తించారు. అయితే, నిందితుడికి మతిస్థిమితం లేదని అధికారులు తెలిపారు.

### పాఠశాల విద్యలో విప్లవాత్మక

# మార్పులకు శ్రీకారం

**పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం**
**బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం**

**హైదరాబాద్,జనవరి30:** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్ధతులను,



సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా మహాత్మా గాంధీ 77వ వర్ధంతి




**తిరుపతి,జనవరి 30 (న్యూస్9 ప్రతినిధి)** గురువారం స్థానిక గాంధీ రోడ్డులోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు,బిజెపి రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్,బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శ్రీహరి రావులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి.రాయులు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేసామని,గత 20 సంవత్సరముల ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో చాలామంది వలస కూలీలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు.అందుకు గాను తెలంగాణ గవర్నర్ ద్వారా అవార్డు కూడా పొందడం జరిగిందని చెప్పారు.నేటి యువత గాంధీ మార్గంలో ముందుకు వెళ్లాలని తెలిపారు.అనంతరం కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో 200 మంది పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బి.జె.పి. జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన గొప్ప మహానుభావుడు మహాత్మా గాంధీ అని తెలియజేశారు.గాంధీ అనుసరించిన రెండు ఆయుధాలు సత్యం, అహింస మార్గాలను నేటి ప్రజలు అనుసరించి ముందుకు వెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి.జె.పి. నాయకులు, ఎస్.జి.ఎస్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు గాది సుబ్రహ్మణ్యం రెడ్డి,బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, ఉమా,రావిళ్ళ మునిరత్నం నాయుడు, రమేష్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అటవీ సామ్రాజ్యానికి డాన్.. పెద్దిరెడ్డి!

## - అక్రమంగా అనుభవించడం వైసిపి నేతలకే చెల్లు
## - టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్




**తిరుపతి, జనవరి 30 (న్యూస్9 ప్రతినిధి)** చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం మంగళంపేట గ్రామ ప్రాంతంలోని ఆక్రమించుకున్న అటవీ సామ్రాజ్యానికి మాజీ మంత్రి ఎదుటి రామచంద్రారెడ్డి డాన్ అని టిడిపి సీనియర్ నేత,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ మండిపడ్డారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంగళంపేట అటవీ ప్రాంతంలో పెద్దిరెడ్డి అక్రమంగా 100 ఎకరాలకు పైగా ఆక్రమించి వ్యవసాయ క్షేత్రంగా మార్చుకున్నారని, దీనికి తోడు అక్కడికి వెళ్ళడానికి సుమారు మూడు కిలోమీటర్ల మేరకు మార్కెట్ యార్డ్ నిధులతో బీటీ రోడ్డు, ఇనుప కంచె ఏర్పాటు చేసుకున్నారని ధ్వజమెత్తారు. ఆయన పేరుతో ఉన్న 23.69 ఎకరాల భూమి నేడు 75.75 ఎకరాలకు ఎలా పెరిగిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర అప్పు పది లక్షల కోట్లకు పైగా చేరిందని అన్నారు. ఏడాదికి 71 వేల కోట్లు అసలు,వడ్డీతో కలిపి 1,40,000 కోట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై భారం పడిందని వాపోయారు.అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించుకుని విలాసవంతమైన భవనాలు కట్టుకుని అనుభవించడం దేశంలో ఒక్క వైసీపీ నేతలకే చెల్లుతుందని ఎద్దేవ చేశారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో ఇడుపులపాయలో వందల ఎకరాలు అసైన్డ్ భూముల్ని ఆక్రమించుకుని ఎస్టేట్ గా మార్చుకున్నారని, వాటిపై ప్రతిపక్షాలు వివాదం చేయడంతో గత్యంతరం లేక తిరిగి ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం గత ప్రభుత్వంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా కడప జిల్లాలో వందల ఎకరాలు అటవీ భూమిని ఆక్రమించుకుని ఫామ్ హౌస్ కట్టుకున్నారని అన్నారు. పంచాయతీ రాజ్, అటవీ శాఖ, గనులు, విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి..రాష్ట్రవ్యాప్తంగా చేసిన అవినీతికి అంతే లేదని,తద్వారా వేల కోట్లు వెనకేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు గుంతలమయమై అధ్వానంగా తయారైనా పట్టించుకోకుండా, వీరి వ్యవసాయ క్షేత్రాలకు మాత్రం అద్దంలాంటి బిటి రోడ్లను, విలాసవంతమైన భవనాలను నిర్మించుకుని మహారాజు లాగా కులికారని ఛీత్కరిం చారు.ప్రపంచ బ్యాంకు నుండి అలాగే ఇతర మార్గాల నుంచి తెచ్చిన లక్షలాది రూపాయల అప్పును అమరావతి పోలవరం నిర్మాణానికి ఖర్చు చేయకుండా, వారి విలాసాలు జల్సాలకు ఖర్చు చేయడం సిగ్గుచేటన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై ఇప్పటికే విచారణ ప్రారంభమైందని, తప్పు చేసిన ఏ ఒక్కరిని జగన్ మోహన్ రెడ్డి తో సహా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్,బీసీ నాయకులు హేమంత్ యాదవ్,మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డఫోడిల్స్ పాఠశాలలో మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**గాంధీ చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శం**
**డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**



**తిరుపతి, జనవరి 30 (న్యూస్9 ప్రతినిధి)** జాతిపిత మహాత్మాగాంధీ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచాయని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాం డెంట్ చింతల నరెందర్ అన్నారు. గురువారం నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ )పాఠశాలలో చింతల నరేందర్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన మౌనం పాటించి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వాహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ ...భారతదేశాన్ని ఒక జాతిగా నిర్మించడానికి మహాత్మా గాంధీ చేపట్టిన జాతీయ ఉద్యమం మన దేశాన్ని ఒక తాటి పైన నిలిపిందని స్వాతంత్ర ఉద్యమానికి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కులం, మతం, వర్గ, వర్ణ భేదాలను మరిచి మేమంతా భారతీయులమని జనం వీధుల్లోకి వచ్చారని అన్నారు. మహాత్మా గాంధీ తన సత్య అహింస మార్గం ద్వారా భరత జాతి యావత్తును ఒక్కటి చేసి అడుగులో అడుగు వేసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టారని అటువంటి మహానుభావుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని విద్యార్థులకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ సమావేశంలో గందరగోళం... బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్

**హైదరాబాద్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పోరేటర్ల మధ్య వాగ్వాదం, తోపులాటమేయర్ సమక్షంలోనే పరస్పరం తోసుకున్న కార్పోరేటర్లుజీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట బీఆర్ ఎస్ కార్పోరేటర్ల నిరసనబీఆర్ఎస్ కార్పోరేటర్లను అరెస్ట్ చేసిన పోలీసులుజీహెచ్ఎంసీ సర్వసభ్య సమావేశంలో గందరగోళం చోటు చేసుకుంది. బడ్జెట్ ఆమోదం అనంతరం ప్రజా సమస్యల పై చర్చించాలని బీఆర్ఎస్ పట్టుబట్టడంతో సభలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగి తోపులాటకు దారితీసింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి సమక్షంలోనే కార్పొరేటర్లు పరస్పరం తోసుకున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన నలుగురు కార్పొరేటర్లను మార్షల్స్ బయటకు తీసుకెళ్లారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదుపులోకి తీసుకున్న తమ కార్పొరేటర్లను తిరిగి సభకు తీసుకువచ్చాకే సభను కొనసాగించాలని నినాదాలు చేశారు. మరోవైపు, బీఆర్ఎస్ సభ్యులు మేయర్ పైకి పేపర్లు విసిరారని, అందుకు వారు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు.ప్రశ్నోత్తరాల అనంతరం ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు కోరారు. ఈ పరిణామాల నేపథ్యంలో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో మేయర్ బీఆర్ఎస్ కార్పొరేటర్లను సస్పెండ్ చేశారు. వారిని మార్షల్స్ సభ నుంచి బయటకు పంపించగా, వారు జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు.

# మల్కిజ్ గూడ గ్రామములో క్రికెట్



**ఇబ్రహీంపట్నం:** 76 వ గణతంత్ర దినోత్సవం మల్కిజ్ గూడ గ్రామములో క్రికెట్ నిర్వహించారు. శ్రీ దేరంగుల మల్లయ్య జ్ఞాపకార్థం తొ మల్కిజ్ గూడా మాజీ ఎంపీటీసీ శారద శంకర్ ఫస్ట్ ప్రైజ్ 5000 రూపాయలు ప్రకటించారు. అందులో భాగంగా మొద టి బహుమతి కెప్టెన్ వరికుప్పల లింగం కు దేరంగుల మల్లయ్య ప్రధమ వర్ధంతి రోజున బహుమతి లను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు . రవి. సిద్దు. సాయి. దినేష్. శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కొంపల్లి మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే... ఇప్పటి సమస్యలకు నిదర్శనం ు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు.. నడుచుకుంటూ వెళ్లి బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో సుడిగాలి పర్యటన చేసారు.. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...దాదాపు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు మరియు డ్రైనేజీ ఏర్పాటు త్వరగా పూర్తయ్యేలా చూడాలని గారికి ఆదేశించారు.. బాబ్రా విల్లాస్, రాయల్ పార్క్, ఆదిత్య, అపర్ణ పామ్ గ్రోవ్ , సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్ 3, అవేని విల్లాస్ లో దాదాపు 1000 కుటుంబాలకు డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి దృష్టికి ఈ సమస్యను చేరవేసి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు.. కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి.. పని చేపిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు...అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గారితో మాట్లాడి.. అతి త్వరగా రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.. అలాగే డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేపిస్తానన్నారు.. సుడిగాలి పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం.. పరివేక్షించిన పలు కాలనీలా సమస్యలను మున్సిపల్ కమిషనర్ గారికి తెలిపి..



త్వరగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు...

ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు....

ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# మహాత్మా గాంధీకి ఘన నివాళి వాసవి వనిత క్వీన్స్ క్లబ్ హనుమకొండ







**వరంగల్:** వరంగల్ పట్టణం రామన్న పేట లో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లో క్లబ్ ప్రెసిడెంట్ వందనపు బిందు గాంధీ విగ్రహం కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ బిందు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర ఉద్యమంలో తన సేవలను, అహింస సిద్ధాంతాన్ని, సత్య గ్రహాన్ని,క్విట్ ఇండియా ఉద్యమాన్ని గురించి ప్రస్తావిస్తూ గాంధీ సిద్ధాంతాలను కొనియాడారు. గాంధీ ఆశయంగా తీసుకొని శాంతి సమానత్వం గ్రామ స్వరాజ్యం గురించి బిందు వివరించడం జరిగింది. మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో క్లబ్ సభ్యులు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

## ప్రధానంగా 15 ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం



**అమరావతి,జనవరి30:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ప్రధానంగా 15 ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు. రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఈ సమావేశంలో ఆమోదం తెలుపనున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకావముంది. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ రోజు చర్చ జరుగుతోంది. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సిఎం చంద్రబాబు సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తి కరంగా ఉందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు శుభవార్త అందించింది. వాట్సాప్ గవర్నెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏపీలో గురువారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి రానుంది. దీనిద్వారా మొదటి విడతగా 161 సేవలను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి, పౌరులకు అవసరమైన సమాచారం అందించడం, ధ్రువపత్రాల జారీ లాంటి పలు సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తొలి విడతగా పౌరులకు 161 సేవలను కూటమి ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు సచివాలయంలో సమీక్షలో ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను ఏ విధంగా పొందవచ్చో దానిపై సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు.

## అబద్ధాల పునాదుల మీద

# కాంగ్రెస్ పాలన సాగుతోంది



**- కాంగ్రెస్ 420 హామీలు అమలయ్యేదాక పోరాడుతాం**
**- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు**
**- గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**సిద్దిపేట :** అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ పాలన సాగిస్తోందని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి హామీలు అమలు చేయడానికి బుద్ధి రావాలని కోరుతూ గురువారం సిద్దిపేటలో మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కోండం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాల సాయిరాం సీనియర్ నాయకులు గుండు భూపేష్ లతో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 420 రోజులు అయిన అమలు చేయకుండా సబ్బండ వర్గాలను మోసం చేస్తుందని విమర్శించారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదుల మీద రాజ్యమేలుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు 420 హామీలు ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ ప్రజల వెంట ఉండి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అంతకుముందు గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల

# నేతల హర్షం

**- చిన్నకోడూరులో హరీశ్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం**



**సిద్దిపేట :** చిన్నకోడూరు నుంచి చౌడారం వరకు 3 కిలో మీటర్ల బీటి రోడ్డు మరమ్మతు పనులకు కోటి యాభై ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయటం హర్షణీయమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధ కృష్ణ శర్మ అన్నారు. గురువారం చిన్నకోడూరు లో ఎమ్మెల్యే హరీశ్ రావు చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రజలకు ఎప్పుడు హరీశ్ రావు అండగా ఉంటూ వస్తున్నారని, చిన్నకోడూరు మండలం పై ఆయన దీవెనలు అలాగే కొనసాగాలని కోరారు.
కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు ఎంరెడ్డి భూమిరెడ్డి, చౌడారం గ్రామస్థులు, తదితరులున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ఇద్దరికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జనవరి30:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇద్దరికి బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయలతో కూడిన 2 షూరిటీలూ సమర్పించాలని న్యాయస్థానం షరతు విధించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సమర్పించాలని ఇద్దరికీ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని భుజంగరావు, రాధాకిషన్ రావుకు తెలంగాణ హైకోర్టు పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని చాలా కీలకమైన అంశాలు బయటపడ్డ విషయం తెలిసిందే.

ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు పాత్ర ఉందని దర్యాప్తు అధికారులు నిర్ధారించారు. నాంపల్లి కోర్టు వీరి బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు ఇద్దరు. ఈ కేసులో పదినెలలకు పైగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని ఇరువురు హైకోర్టును కోరారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం ఇద్దరికీ బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఈకేసులో ఇంకా విచారణ సాగుతోందని, ఎక్కడా కూడా సాక్షులను ప్రభావితం చేయవద్దని, దర్యాప్తు అధికారులను కూడా ప్రభావితం చేసేలా ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. విదేశాలకు పారిపోయేందుకు అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించడంతో వారి వ్యక్తిగతమైన పాస్ట్‌పోర్టులను సమర్పించాలని ఆదేశించింది.

## మహాత్మా... కాంగ్రెస్ హామీలు

# అమలయ్యేలా చూడు





**- హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం**
**- బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు**
**- గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత**

**సిద్దిపేట :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలయ్యేలా మహాత్మా చూడు అంటూ బీఆర్ఎస్ నాయకులు గాంధీ ని వేడుకున్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ నాయకులు, నారాయణరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి 420 హామీలు ఇచ్చి నేటికి 420 రోజులు అవుతుందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఆ హామీలు అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు.

హామీలు అమలు చేసేదాకా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు గరిపల్లి మహిపాల్ గౌడ్,దింకొండ భాస్కర్, దేవయ్య, చిన్నకోడూరు మండల అధ్యక్షులు గుజ్జ రాజు, నారాయణ రావు పేట మండల అధ్యక్షులు ఆకుల సతీశ్, పెర్క మధు, గన్నగోని శ్రవణ్ గౌడ్, పడిగే ప్రశాంత్, మైలారం వంశీ, చెట్టుపల్లి భాను చందర్, కుర్మ నరేశ్, పర్శరాములు, అనిల్ రెడ్డి, ఆదర్శ్, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో దేవునూరి రవి కి

# బార్ అసోసియేషన్ ఏకగ్రీవ మద్దతు

**- మద్దతు తెలిపిన సిద్దిపేట,దుబ్బాక బార్ అసోసియేషన్**





**సిద్దిపేట :** గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పోటీ చేస్తున్న దేవునూరు రవీందర్ కి సిద్దిపేట, దుబ్బాక బార్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం చేసి మద్దతు తెలిపింది. గురువారం సిద్దిపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీలకు అతీతంగా పోటీ చేస్తున్న దేవునురి రవీందర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సాయిబాబా,జీవన్ రెడ్డి, రామేశ్వర్ రావు, హరిహర రావు,తుంగ కనకయ్య,హుస్నాబాద్ బార్ అసోసియేషన్ మాజి అధ్యక్షుడు చిత్తరి రవీందర్,పల్లే వంశీ కృష్ణ,పత్రి ప్రకాశ్, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా

**హైదరాబాద్,జనవరి30:** జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడికక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదు : వినయ్ సన్నీ గౌడ్




**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 రోజులు పూర్తి చేసుకున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకులు విభిన్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బ్రిస్బేన్, సిడ్నీ, మెల్‌బోర్న్, కాంబెర్ర, అడిలైడ్ లాంటి నగరాలల్లో ప్లకార్డులు పట్టుకుని బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యూత్ వింగ్ కన్వీనర్ వినయ్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యినప్పటికి ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విన్నీ తూముకుంట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్





**న్యూఢిల్లీ:** టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీబాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంతమందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.

## మూడో సెషన్‌లో లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. మూడుశాతం పెరిగిన సిప్లా..!



**న్యూఢిల్లీ:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలతో పాటు వడ్డీ రేట్లపై యూఎస్ రిజర్వ్ యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఉదయం లాభాలతో మొదలైన మార్కెట్లు పొద్దంతా లాభాల్లోనే కొనసాగాయి. మూడో సెషన్‌లో సూచీలు స్వల్పంగా పతనం కాగా.. చివరి అరగంటలో మళ్లీ కోలుకొని లాభాల్లో ముగిశాయి. గురువారం ఉదయం సెన్సెక్స్ 76,598.84 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,962.88 పాయింట్లు వరకు చేరింది. చివరకు 226.85 పెరిగి.. 76,759.81 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 86.40 పాయింట్లు పెరిగి 23,249.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,051 షేర్లు లాభాను నమోదు చేశాయి. మరో 1,734 షేర్లు నష్టపోగా.. 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్ప్ లాభాలను ఆర్జించాయి. టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.4-2 శాతం మధ్య పతనం కాగా.. చమురు, గ్యాస్, పవర్, ఫార్మా, పీఎస్‌యూ, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు మధ్య పెరిగాయి. ఎన్ఎస్ఈలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం సిప్లా మూడుశాతం లాభపడగా.. పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండూ 2.76 శాతం వృద్ధి చెందాయి. బజాజ్ ఫైనాన్స్ 2.67 శాతం లాభపడింది. చమురు దిగ్గజం ఓఎన్‌జీసీ 2.45శాతం పెరిగింది.

## 2023లో ముస్లిం దేశాల్లో తీవ్ర ఆందోళనలకు కారణమైన వ్యక్తి దారుణ హత్య..!



**హైదరాబాద్ :** 2023లో స్వీడన్ ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ప్రతులను తగులబెట్టి ముస్లిం దేశాల్లో తీవ్ర నిరసనలు, ఆందోళనలకు కారణ మైన సాల్వన్ మోమికా అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గురువారం స్వీడన్‌లోనే గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో అతడు మరణి ంచాడు. ఈ విషయాన్ని స్వీడన్ మీడియా వెల్లడి ంచింది. అక్కడి పోలీసులు కూడా కాల్పుల్లో సాల్వన్ మోమికా మృతిచెందిన విషయాన్ని ధృవీకరించారు. క్రిస్టియన్ ఇరాకీ అయిన సాల్వన్ మోమికా నాడు ఖురాన్‌ను తగులబెట్టి సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టారనే కేసులో స్టాక్ హెూమ్ కోర్టు ఇవాళ తీర్పు వెలువరించాల్సి ఉంది. ఇంతలో మోమికా హత్యకు గురికావడంతో తీర్పును ఫిబ్రవరి 3వ తేదీకి వాయిదా వేసింది. సొడర్టల్జీ నగరంలో కాల్పులు జరుగుతున్నాయనే సమాచారం అందడంతో స్థానిక పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మోమికా నివాసం ఉండే ఇంటి లోపల ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసులు వెళ్లేసరికి మోమికా రక్తపు మడుగులో పడివున్నాడు. అతడి ఒంటిపై తూటాల గాయాలు ఉన్నాయి. హుటాహుటిన అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. సాల్వన్ మోమికా ఇస్లాం మతంపై ద్వేశంతో 2023లో స్వీడన్‌లోని పలు ప్రాంతాల్లో ఖురాన్ ప్రతులను తగులబెట్టి తన నిరసన వ్యక్తం చేశాడు. ఈ క్రమంలో ఇవాళ ఆయన హత్యకు గురయ్యాడు.

## చట్టానికి ఎవరూ అతీతులు కారు.. మహిళా ఐపీఎస్ దంపతుల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!

**న్యూఢిల్లీ:** దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భార్య భర్తల మధ్య జరిగిన వివాదం కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఇలా స్పందించింది. సదరు వ్యక్తి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సదరు మహిళ ఐపీఎస్ అధికారి కావడంతో తన క్లయింట్ కావడంతో ఎప్పుడూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కోర్టుకు తెలిపారు. దాంతో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ స్పందిస్తూ.. 'దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు' అని పేర్కొంది. ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించింది. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని.. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని, ఆమె ఐపీఎస్ అధికారిని అని పేర్కొన్న కోర్టు.. ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచించింది.



ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నామని తెలిపింది. సదరు వ్యాపారవేత్త తరపున న్యాయవాది మాట్లాడుతూ తన క్లయింట్‌తో పాటు తండ్రిపై ఐపీఎల్ మహిళా అధికారి కేసు దాఖలు చేసిందని.. దాంతో ఇద్దరూ జైలు పాలయ్యారని తెలిపారు. జూన్, 2022లో అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల్లో ఆ వ్యక్తి తల్లిదండ్రులపై నమోదైన క్రిమినల్ కేసును త్వరగా ముగించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఐపీఎస్ అధికారి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. విచారణ సందర్భంగా ఐపీఎస్ అధికారి పోలీస్ సర్వీస్‌లో చేరిన సమయంలో తనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని తప్పుడు సమాచారం అందించారని.. ఆ సమయంలో మహిళా అధికారిపై రెండు కేసులు నమోదైనట్లుగా డిఫెన్స్ న్యాయవాది ఆరోపించారు. దీనిపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. 'మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం కంటే మహిళా అధికారి తన ఉద్యోగాన్ని ఎలా కోల్పోతారనే దానిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లుగా కనిపిస్తోంది. కానీ, మహిళా అధికారి జీవితాన్ని నాశనం చేసే క్రమంలో మీ సొంత జీవితం కూడా నాశనం అవుతుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళా అధికారి ఏదైనా తప్పు చేసి ఉంటే హెూం మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

## తొక్కిసలాట ఘటన మరవకముందే కుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం కాలిపోతున్న టెంట్లు



**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా తొక్కిసలాట ఘటన మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా పేరు గాంచిన ఈ కుంభమేళాలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సెక్టర్ 22లో ఛత్నాగ్ ఝూన్సీ ప్రాంతంలో నిర్మించిన టెంట్ సిటీలో గురువారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో డజనుకుపైగా టెంట్లు కాలిపోతున్నాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకుంటున్నారు. కాగా, కుంభమేళా ప్రారంభమైన 18 రోజుల వ్యవధిలోనే అక్కడ అగ్నిప్రమాదం జరగడం ఇది మూడోసారి. తొలుత ఈనెల 19వ తేదీన మహా కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఎల్పీజీ సిలిండర్ పేలడంతో సెక్టార్ 19లో మంటలు చెలరేగి 18 గుడారాలు ఆహుతయ్యాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. నల్లటి దట్టమైన పొగలు అలుముకోవడంతో అఖాడాల సమీపంలో భయాందోళన నెలకొంది. సాయంత్రం 4 గంటలకు మంటలు అంటుకోగా గంటలోపలే మంటలు అదుపులోకి వచ్చాయని అధికారులు తెలిపారు. ఆతర్వాత వారం రోజులకే అంటే ఈనెల 25వ తేదీన మరోసారి అగ్నిప్రమాదం జరిగింది. కుంభమేళాకు వెళ్లే ప్రధాన రహదారిలోని సెక్టార్ 2 సమీపంలోని పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగాయి. అక్కడ విపరీతమైన వేడి కారణంగా మంటలు చెలరేగినట్లు అధికారులు చెప్పారు. ఈ ఘటనలో ఓ కారు పూర్తిగా దగ్ధం కాగా, మరో కారు పాక్షికంగా దెబ్బతిన్నట్లు వెల్లడించారు. అయితే, ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఇక మౌని అమావాస్య సందర్భంగా 29వ తేదీ అంటే బుధవారం సంగమం వద్ద తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 30 మంది మరణించినట్లు యూపీ పోలీసు అధికారులు ప్రకటించారు. దాదాపు 40 మంది గాయపడ్డట్లు వెల్లడించారు. ఈ ఘటన మరవకముందే ఇప్పుడు మరోసారి అగ్నిప్రమాదం సంభవించడంతో యాత్రికులు గురవుతున్నారు.

## గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్ధాలు : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**నల్లగొండ :** రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021లోనే మా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారని తెలిపారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదని తెలిపారు. కానీ, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి భావదారిద్ర్యాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేసిందని విమర్శించారు. తెల ంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మోహం చాటేసారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కరోనా సమయంలో కూడా రైతు బంధు క్రమం తప్పకుండా వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అని తెలిపారు. సుమారు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బీఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నదని మండిపడ్డారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోసిన స్వాతి మలివాల్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ:** రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ వినూత్నంగా నిరసన తెలిపారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ నివాసం వద్ద చెత్త పోశారు. ఢిల్లీ అంతా చెత్తమ య ంగా మారిందని, ఆప్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరో పించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమెను అదు పులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ప్రభుత్వంపై స్వాతి మలివాల్ మండిపడ్డారు. 'ఈ నిరసన ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా నేడు దారుణమైన స్థితిలో ఢిల్లీ ఉంది. ఢిల్లీలోని ప్రతి మూల మురికిగా ఉంది. రోడ్లు నాశనమయ్యాయి. మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. నగరం మొత్తం చెత్త కుండీగా మారింది. నేను అరవింద్ కేజ్రీవాల్‌తో మాట్లాడటానికి ఇక్కడికి వచ్చా. ఆయన గూండాలకు లేదా పోలీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, రోడ్డుపై చెత్త కుప్ప



పేరుకుపోయినట్లు వికాస్‌పురికి చెందిన మహిళలు తనకు ఫిర్యాదు చేశారని స్వాతి మలివాల్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినప్పటికీ, శుభ్రం చేసేందుకు ఎవరూ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు నిర్వహించిన పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. 'ఈ చెత్తను అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి తీసుకెళ్తాం. ఢిల్లీలోని ప్రతి ప్రాంతానికి ఆయన ఇచ్చిన ఈ మురికి బహుమతిని ఏమి చేయాలో అడుగుతాం. కేజ్రీవాల్ ఎంతమాత్రం ఆమ్ ఆద్మీ కాదు. ఆయనకు ఢిల్లీ వాస్తవాల గురించి తెలియదు' అని మీడియాతో అన్నారు. దీనికి ముందు మూడు లారీల చెత్తతో కేజ్రీవాల్ నివాసానికి వెళ్తానని ఆమె ప్రకటించారు. మరోవైపు ఒకప్పుడు అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన అనుచరురాలిగా ఉన్న స్వాతి మలివాల్ ఆప్ మద్దతుతో రాజ్యసభ ఎంపీ అయ్యారు. ఆ తర్వాత ఆ పార్టీకి, అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా మారారు. గత ఏడాది మేలో కేజ్రీవాల్ ఇంటి వద్ద ఆయన అనుచరుడు దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాటి నుంచి అరవింద్ కేజ్రీవాల్, పార్టీ నేతలకు వ్యతిరేకంగా స్వాతి మలివాల్ గళమెత్తుతున్నారు.

## బీఆర్ ఎస్ కార్పొరేటర్లు అరెస్టు.. జీహెచ్ ఎంసీ మీటింగ్ రసాభాస



**హైదరాబాద్ :** గ్రేటర్‌హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగామారాయి. గ్రేటర్‌హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశాలు రసాభాసగా మారాయి. ఈ రోజు ఉదయం కౌన్సిల్ ప్రారంభం కాగానే బడ్జెట్‌పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రకటన చేశారు. ఈ సందర్భంగా విపక్ష బీఆర్ ఎస్ సభ్యులు.. సమస్యలపై ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. పదే పదే తమ స్థానాల్లో నిలబడి మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బడ్జెట్ ప్రవేశ పెట్టడం కుదరదని తేల్చి చెప్పారు. ప్రజా సమస్యలపై ముందు చర్చించాలని పట్టుబట్టారు. దీంతో తొలుత కొద్ది సేపు మేయర్ విజయలక్ష్మి కౌన్సిల్‌ను వాయిదా వేశారు. తర్వాత సమావేశమైనప్పటికీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాకపోగా.. బీఆర్ ఎస్ - కాంగ్రెస్ సభ్యుల మధ్య మరింత వివాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ సభ్యులు మేయర్ పోడియంను చుట్టుముట్టి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహించిన మేయర్.. బీఆర్ ఎస్ సభ్యులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరిని కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. ఈ సమయంలో స్వల్ప తోటులాట కూడా చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ సభ్యులను మేయర్ సస్పెండ్ చేశారు. కౌన్సిల్ నుంచి బయటకు వెళ్లాలని వారిని గద్దించారు. అయితే.. సభ్యులు బయటకు వెళ్లేందుకు ససేమిరా అనడంతో పాటు బైఠాయించారు. ఈ క్రమంలో మరోసారి కాంగ్రెస్, బీఆర్ ఎస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు.

# రోజూ బ్రౌన్ రైస్ తింటే.. మన శరీరంలో జరిగేది ఇదే..!



**హైదరాబాద్ :** అప్పట్లో మన పూర్వీకులు ఎక్కువగా సహజసిద్ధమైన ఆహారాలనే తినేవారు. కానీ ఇప్పుడు అన్నీ కృత్రిమ ఆహారాలు అయిపోయాయి. ఇక రైస్ విషయానికి వస్తే తెల్లగా మల్లెపువ్వులా ఉంటేగానీ ఎవరూ తినడం లేదు. కానీ ఇలాంటి రైస్‌ను తినడం అంత మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వైట్ రైస్ అనేది మనకు అనేక రకాలుగా చేటు చేస్తుందని అంటున్నారు. వైట్ రైస్‌కు బదులుగా బ్రౌన్ రైస్‌ను తినాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. ఒకప్పుడు మన పూర్వీకులు బ్రౌన్ రైస్‌నే అధికంగా తినేవారు. కానీ ఇప్పుడు మనం తింటున్న వైట్ రైస్ కారణంగా మనకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అయితే బ్రౌన్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్‌ను తింటే పలు రోగాలు నయం అవుతాయని వారు అంటున్నారు.గుండె ఆరోగ్యానికి..బ్రౌన్ రైస్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. అలాగే గుండె జబ్బులు వచ్చే రిస్క్ కూడా చాలా వరకు తగ్గుతుంది. బ్రౌన్ రైస్‌ను కాస్త తింటే చాలు, కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఫలితంగా తక్కువ ఆహారం తీసుకుంటారు. దీంతో క్యాలరీలు తక్కువగా లభిస్తాయి. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయ పడుతుంది. బ్రౌన్ రైస్‌ను తింటే అధిక బరువును తగ్గించుకోవడంతోపాటు బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. బ్రౌన్ రైస్ వల్ల షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ రైస్ ఎంతగానో మేలు చేస్తుంది.జీర్ణ వ్యవస్థకు..బ్రౌన్ రైస్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్ధకం సైతం తగ్గుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. బ్రౌన్ రైస్‌ను తింటే శరీరానికి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్ నాశనం అవుతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. బ్రౌన్ రైస్ ఎముకల ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను వృద్ధి చేయడం కోసం ఎంతగానో సహాయ పడుతుంది.
ఎవరు తినకూడదు..?మెదడు యాక్టివ్‌గా పనిచేసేందుకు బ్రౌన్ రైస్ ఎంతగానో సహాయం చేస్తుంది. దీని వద్ద మెదడు చురుగ్గా ఉంటుంది. ఉత్తేజంగా మారుతారు. ఇలా బ్రౌన్ రైస్ వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ ఆరోగ్యకరం అయినప్పటికీ ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కొందరికి ఈ రైస్ ను తింటే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. కనుక అలాంటి వారు బ్రౌన్ రైస్‌ను తినకూడదు. ఇక ఈ రైస్‌ను తిన్నాక ఎలాంటి సమస్య రావడం లేదు అనుకుంటే సాగించవచ్చు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు.. పునరుద్ధరణకే ప్రాదాన్యం

## : కేంద్ర మంత్రి కుమారస్వామి

**అమరావతి :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్ధరించడమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో మంత్రి శ్రీనివాస వర్మకుఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు.దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్ధ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు. 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.రూ. 11,440 కోట్ల ప్యాకేజీమొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్ధవంతంగా పనిచే యడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శిం చామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపాం్ఠ.కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోంఈ సంవత్సరాంతంలోగా ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోమని అన్నారు. ప్లాంట్‌ను ఎలాగైనా పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సెయిల్‌లో కలపడమా, ప్రభుత్వ పరంగా నడపడమా అనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు.


# ఆర్థిక సర్వే అంటే ఏంటీ..? బడ్జెట్‌కు ముందే ఎందుకు ప్రవేశపెడతారు..?




**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తారు. బడ్జెట్‌కు ముందురోజు అంటే శుక్రవారం ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. ఈ సర్వే గత సంవత్సరంలో ప్రభుత్వం పనితీరుపై సమగ్ర విశ్లేషణను అందించే వివరణాత్మక రిపోర్ట్‌కార్డ్ లాంటిది. ఈ సర్వే జీడీపీ, వృద్ధి, ద్రవ్యోల్బణం, ఉపాధి వంటి వివిధ కీలక విషయాల రించి వివరిస్తుంది. అలాగే, కొత్త ఆర్థిక అవకాశాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్ల గురించి చెబుతుంది. అలాగే, ఆర్థిక పురోగతికి ఆటంకం కలిగించే అంశాలు ఏమైనా ఉంటాయా? ఎలా ఎదుర్కోవాలి?.. ఆర్థిక వ్యవస్థ సరైన వేగంతో నడిచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సైతం ఈ సర్వే హైలైట్ చేస్తుంది.ఆర్థిక సర్వేను బడ్జెట్‌కు ప్రధాన ఆధారమని చెబుతుంటారు. సామాన్యుల దృష్టిలో.. ఆర్థిక సర్వే ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, తదితర కీలక విషయాల గురించి సమాచారం అందిస్తుంది. పెట్టుబడులు, పొదుపు, ఖర్చుల విషయంలో ఆలోచన తీసుకువచ్చేలా చేస్తుంది. ఆర్థిక సర్వే పెట్టుబడిదారులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎక్కడ మంచి పెట్టుబడి అవకాశాలు ఉన్నయో అర్థం చేసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆర్థిక సర్వేను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థితి గురించి గణనీయమైన డేటాను అందిస్తుంది. ప్రజాప్రతినిధులు, పెట్టుబడిదారులతో పాటు పౌరులు తదితర వాటాదారులందరూ రాబోయే సంవత్సరంలో ప్రభుత్వ ఆర్థిక వ్యూహం, లక్ష్యాలను అంచనా వేసేందుకు సహాయపడుతుంది.ఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చే ఆర్థిక వ్యవహారాల శాఖ తయారు చేస్తుంది. గత సంవత్సరంలో భారతదేశ ఆర్థిక స్థితిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఈ సర్వే తయారు చేశారు. ముఖ్యమైన పరిశ్రమలు, వ్యవసాయం, సర్వీసెస్ గురించి డేటాను అందించడంతో పాటు ముఖ్యమైన ఆర్థిక ఇండికేటర్స్‌ను మూల్యాంకనం చేస్తుంది. ఆర్థిక సర్వే సాధారణంగా రెండు విభాగాలుగా తయారవుతుంది. తొలిభాగంలో ఆర్థిక ధోరణులు, ఆర్థిక అభివృద్ధి, రంగాల పరితీరుపై దృష్టి పెడుతుంది. రెండోది పేదరికం, ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ ఆందోళనలు, వాణిజ్య సమతుల్యత, విదేశీ మారక నిల్వలు వంటి ఆర్థిక అంచనాలపై దృష్టి సారిస్తుంది.ఇక ఆర్థిక సర్వేను ప్రధాన ఆర్థిక సలహాదారు నాయకత్వంలో తయారవుతుంది. సీఈఏ, ఆర్థికవేత్తలు, విశ్లేషకుల బృందంతో కలిసి వివిధ విభాగాలు, పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నుంచి డేటాను సేకరించి వివరణాత్మక నివేదికను రూపొందిస్తుంది. నివేదిక తయారయ్యాక బడ్జెట్‌కు ఒక రోజు ముందు పార్లమెంట్‌లో ఈ ఆర్థిక సర్వేను ప్రవేశపెడుతారు. 1950-51 సంవత్సరంలో తొలిసారిగా ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. బడ్జెట్ రోజునే సభలో ప్రవేశపెట్టేవారు. 1964 నుంచి బడ్జెట్‌కు ముందురోజు సమర్పిస్తూ వచ్చారు.

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందు ఈ సవాళ్లు..!

**న్యూఢిల్లీ:** వచ్చే ఆర్థిక సంవత్సర (2025-26) వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సర్వం సిద్ధమైంది. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశ పెడుతున్న ఎనిమిదో బడ్జెట్ ఇది. బడ్జెట్ రూపకల్పనలో ఆర్థికశాఖ కార్యదర్శి తుహిన్ కాంతా పాండేతోపాటు కీలక అధికారులు అవిశ్రాంతంగా పని చేశారు. రూ.50 లక్షల కోట్లపై చిలుకు విలువ గల బడ్జెట్‌ను సిద్ధం చేశారు. అయితే పతనం అవుతున్న ఆర్థిక వృద్ధిరేటు, అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం, వినియోగ డిమాండ్‌లో పెరుగుదల వంటి పలు సవాళ్లను ఈ బడ్జెట్ పరిష్కరించాల్సి ఉంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఆర్థిక వృద్ధిరేటు నాలుగేండ్ల కనిష్టం 6.4శాతానికి పడిపోతుందని అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఆర్థిక వృద్ధి రేటు నెమ్మదిస్తుందన్న సందేహాలు ఉన్నాయి. 2019-20లో యావత్ ప్రపంచాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనా మహమ్మారి ప్రభావం తర్వాత అతి తక్కువ ఆర్థిక వృద్ధిరేటు నమోదు కావడం ఇదే తొలిసారి.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివిధ దశల్లో పలు సవాళ్ల నుంచి భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించారు. వినియోగం డిమాండ్‌లో



మెరుగుదల, ఆర్థిక వృద్ధిరేట్ క్షీణత, భౌగోళిక రాజకీయ అనిశ్చితి, స్తంభించిన ప్రైవేట్ పెట్టుబడులు తదితర సమస్యల నుంచి ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించారు. ఈ నెలలో ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ జీవిత కాల గరిష్టం రూ.86.7లకు పతనమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) జీడీపీలో ద్రవ్యలోటు 4.5 శాతానికి దిగువకు తేవడం సర్కార్ లక్ష్యంగా ఉంది.కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26 రూపకల్పనలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెవెన్యూ విభాగం కార్యదర్శి పాండే, ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్, వ్యయాల కార్యదర్శి మనోజ్ గోవిల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపం) కార్యదర్శి అరుణిష్ చావ్లా, ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు, ప్రధాన ఆర్థిక సలహాదారు వీ అనంత నాగేశ్వరన్ చేయూతనిచ్చారు.

# హర్యానా సీఎం యమునా నీటిని తాగలేదు ఉమ్మేశారు

## : అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగినట్లు నటించారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నోట్లోని నీటిని వెంటనే ఊమ్మేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఢిల్లీలోకి ప్రవహించే యమునా నదిలో విష పదార్థాలను హర్యానా కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. హర్యానా నుంచి వచ్చే నీటిలో విషపూరిత అమోనియా ఉన్నట్లు తెలిపారు.కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలను హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ ఖండించారు. బుధవారం ఢిల్లీ శివారు గ్రామంలో యమునా నదిలోని నీటిని దోసిళ్లలోకి తీసుకుని ఆయన తాగారు. అరవింద్ కేజ్రీవాల్ అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీ ప్రజలను భయందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు.మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ దీనిపై గురువారం స్పందించారు. హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగినట్లు నటించారని విమర్శించారు. నోటిలోని నీటిని తిరిగి యమునా నదిలోకి ఉమ్మేశారని ఆరోపించారు. అమోనియా కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని విమర్శించారు. 'తాము తాగలేని అదే విషపూరిత నీటిని ఢిల్లీ ప్రజలతో తాగించాలని వారు కోరుకుంటున్నారు. నేను ఎప్పటికీ ఇది జరుగనివ్వను' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్‌ను అందులో పోస్ట్ చేశారు.

# తిరుమలను దర్శించుకున్న మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు




**తిరుమల :** మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం దర్శనానికి వచ్చిన సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. స్వామివారి దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువతో సన్మానించారు.ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళంతిరుపతికి చెందిన బ్లిస్ హోటల్స్ గ్రూప్ చైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టీటీడీ ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా చెక్‌ను టీటీడీ అదనపు ఈవోసిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# కుంభమేళాలో టీటీడీ ఉద్యోగి అదృశ్యం.. పోలీసులకు ఫిర్యాదు



**ప్రయాగ్‌రాజ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో తిరుమల, తిరుపతి దేవస్థానానికి చెందిన ఉద్యోగి ఒకరు అదృశ్యమైన సంఘటన కలకలం సృష్టిస్తోంది. ఆలయ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు, టీటీడీ ఉద్యోగులు ఆయన ఆచూకీ కోసం గాలిస్తున్నారు.కుంభమేళాలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసింది. ఇందుకుగాను టీటీడీకి చెందిన 2వందల మంది ఉద్యోగులను, సిబ్బందిని విధులకు అక్కడికి పంపించారు. కుంభమేళా ప్రారంభం నాటి నుంచి అక్కడే ఉన్న ఉద్యోగుల్లో దీవేటి సుబ్రహ్మణ్యం అనే ఉద్యోగి బుధవారం నుంచి కనిపించకుండా పోయాడు.దీంతో స్థానిక పోలీసులకు, టీటీడీ ఈవోకు ఉద్యోగులు సమాచారం అందించారు. నిన్నటి నుంచి ఉద్యోగి సుబ్రహ్మణ్యం కోసం కుంభమేళాలో గాలింపు మొదలు పెట్టారు. ఉద్యోగి ఆచూకి కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు.

# ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే ఉంది : మేడే రాజీవ్ సాగర్



**హైదరాబాద్ :** నమ్మించి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే ఉందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ అన్నారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసి 420 రోజులు అవుతున్న సందర్భంగా లంగర్ హౌజ్‌లోని గాంధీజీ విగ్రహానికి చెవిలో పువ్వులు పెట్టుకుని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్ రాజ్ యాదవ్‌తో కలిసి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. 420 హామీలను నేరవేర్చని కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నేరవేరని హామీలను ఇచ్చి మోసం చేసిందన్నారు. నమ్మి నానబోస్తే పుచ్చి పురుగులైనట్లు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేస్తే పట్టించుకోవడం మానేసిందన్నారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా ఇలా ప్రతి విషయంలో నాన్చివేత ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. క్యాబినెట్‌లోని సీఎం, మంత్రులు చెప్పే మాటలు ఒకరికి ఒకరికీ సంబంధం ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల అధికారిక ట్విటర్ అకౌంట్‌లో ఫాంహౌజ్ పాలన కావాలా? ప్రజా పాలన కావాలా అని పోల్ పెడితే యావత్ ప్రజలు కేసీఆర్ పాలనే కావాలన్నారు. సోషల్ మీడియాలో ఇంత వ్యతిరేకత ఉంటే క్షేత్రస్థాయిలో మరింత వ్యతిరేకత కనిపిస్తుందన్నారు.సర్కార్ ను ప్రశ్నిస్తే అరెస్టులు,
కేసుల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో లక్షా 27 వేల కోట్ల అప్పు చేసి ఒక్క నూతన ప్రాజెక్టు ప్రారంబించలేదన్నారు. కమీషన్లు తీసుకుంటూ అప్పులు తెచ్చి కాంట్రాక్టర్ల జేబులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ సింగ్, శ్రీధర్ సాగర్, కృష్ణ దాస్, చంద్రకాంత్, మసూద్, సంతోష్, అంబటి శ్రీనివాస్, రాములు, జగదీష్ యాదవ్, గోవింద్ సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధం.. తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా



**ప్రయాగ్‌రాజ్:** ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ పేరే మార్మోగిపోతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి రాత్రికి రాత్రే సెన్సేషన్‌గా మారిపోయిన విషయం తెలిసిందే. ఏకంగా బాలీవుడ్ చిత్రంలో నటించే ఆఫర్ వచ్చింది. తాజాగా ఆమె తన తొలి చిత్రానికి సంతకం చేసింది.'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు దర్శకుడు సనోజ్ మిశ్రా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన స్వయంగా మోనాలిసా ఇంటికి వెళ్లారు. తాను ఆఫర్ చేసిన చిత్రంలో నటించేందుకు ఆమె నుంచి అంగీకార పత్రంలో సంతకం తీసుకున్నారు. ఇక చిత్రీకరణకు ముందు ముంబైలో మోనాలిసాకు యాక్టింగ్ నేర్పించనున్నారు.

# పిల్లల ముందే మహిళపై అత్యాచారం.. ఆమెపై యాసిడ్ పోసిన వైనం



**గౌహతి:** గొడవ నేపథ్యంలో పొరుగున నివసించే వ్యక్తి ఒక మహిళ పిల్లల ముందే ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. చేతులు, కాళ్లు కట్టేసి ఆమెపై యాసిడ్ పోసి పారి పోయాడు. ఇంటికి తిరిగి వచ్చిన భర్త ఇది తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అస్సాంలోని కాచార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జనవరి 22న పొరుగున ఉండే 28 ఏళ్ల వ్యక్తి, 30 ఏళ్ల మహిళ మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తిని ఆమె తిట్టింది. కాగా, కొన్ని గంటల తర్వాత మహిళ భర్త బయటకు వెళ్లినప్పుడు ఆ వ్యక్తి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. పిల్లల ముందే ఆ మహిళపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమె కాళ్లు, చేతులు కట్టేసి యాసిడ్ పోశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. మరోవైపు ఇంటికి తిరిగి వచ్చిన భర్త తన భార్య పరిస్థితిని చూశాడు. పొరుగు వ్యక్తి అఘాయిత్యం చేసినట్లు, యాసిడ్ పోసినట్లు తెలుసుకున్నాడు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ మహిళను సిల్చార్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. కాగా, బాధిత మహిళ శరీరంపై యాసిడ్ గాయాలున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మెడికల్ రిపోర్ట్ వచ్చిన తర్వాత అత్యాచారం గురించి నిర్ధారిస్తామని చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.

# డిజిటల్ మీడియాకు సైతం ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలి



**హైదరాబాద్:** ప్రతిక్షణం ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తున్న ఆన్‌లైన్ న్యూస్ మీడియా(వెబ్‌సైట్, యాప్)కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, పోతు అశోక్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎస్ హరీష్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్..త్వరలోనే ఆన్‌లైన్ మీడియాకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చే ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన గైడ్ లైన్స్ రూపొందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు స్వామి ముద్దం మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా డిజిటల్ మీడియా రంగం కీలక పాత్ర వహిస్తుందన్నారు. ఈ కొత్త మాధ్యమంలో అనేక మంది జర్నలిస్టులు పని చేస్తున్నారని చెప్పారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రక్రియ ప్రారంభిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. హరీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్మశాన వాటికలలో సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కృష్ణారావు



**కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 30 :** అల్లాపూర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అల్లాపూర్ డివిజన్ ముస్లిం ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేశా మన్నారు. అల్లా పూర్ డివిజన్‌లోని ముస్లిం శ్మశాన వాటికలలో సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. రేపు అధికారులతో కలసి శ్మశాన వాటికలను పరిశీలిస్తానని, ఆయా సమస్యలను పరిష్కరించేలా చర్య లు తీసు కుం టానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్ధిన్, మైనార్టీ నేతలు ఉన్నారు.

# బడ్జెట్ కోట్ మెరిల్ లైఫ్ సైన్సెస్‌లో కార్పొరేట్ స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ సంజీవ్ భట్



**న్యూఢిల్లీ:** ప్రపంచవ్యాప్తంగా వైద్య పరికరాల రంగం గణనీయమైన వృద్ధిని సాధించింది, రోగులకు మెరుగైన ఫలితాలు మరియు అవకాశాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆధునిక ఆరోగ్య సం రక్షణకు మూలస్తంభంగా మారింది. భారత దేశంలో, 21వ శతాబ్దం మొదటి త్రైమాసికం పరివర్తన చెందింది, దేశాన్ని అధిక-నాణ్యత, సరసమైన వైద్య సాంకేతికతలకు ప్రపంచ కేంద్రంగా నిలిపింది. ఈ పురోగతికి భారత ప్రభుత్వ ముందుచూపున్న కార్యక్రమాలు, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలపై బలమైన దృష్టి గణనీ యంగా మద్దతు ఇచ్చాయి. ఈ చర్యలు మెడ్‌టెక్ తయారీలో ఆవిష్కరణ, పెట్టుబడులు మరియు స్వావలంబనను ప్రోత్సహించాయి. కేంద్ర బడ్జెట్ సమీపిస్తున్న కొద్దీ, ఈ ఊపును కొనసాగించడానికి ఎగుమతులు మరియు పరిశ్రమ ఆధారిత ప్రోత్సాహకాలలో నిరంతర మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నాము. మెరిల్ వద్ద , జీవితాలను మార్చే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అందించడం ద్వారా భారతదేశం యొక్క మెడ్‌టెక్ అభివృద్ధికి దోహదపడుతుండటం పట్ల సంతోషంగా వున్నాము. ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో నాయకుడిగా భారతదేశం యొక్క స్థానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మేము కట్టుబడి ఉన్నాము.

# మహిళపై నాలుగేళ్లుగా అత్యాచారం.. కాంగ్రెస్ ఎంపీ అరెస్ట్



**ఉత్తరప్రదేశ్ :** మహిళపై అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్ చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాకేశ్ రాథోడ్ అరెస్టయ్యారు. బుధవారం రాకేశ్ అలహాబాద్ హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. పోలీసుల ముందు లొంగి పోవాలని ఆదేశించింది. అంతకుముందు సీతాపూర్ ఎంపీ ఎమ్మెల్యే కోర్టులో కూడా రాకేశ్ ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేశారు. అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు రాకేశ్ రాథోడ్ గురువారం ఉదయం పోలీసుల ముందు లొంగిపోయారు. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. రాకేశ్ రాథోడ్ గత లోక్‌సభ ఎన్నికల్లో సీతాపూర్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. ఈ క్రమంలో రాకేశ్ రాథోడ్.. పెళ్లి చేసుకుంటానని, రాజకీయ భవిష్యత్తు ఇస్తానని మాయ మాటలు చెప్పి గత నాలుగేళ్లుగా తనపై అత్యాచారానికి పాల్పడుతున్నాడని బాధితురాలు ఈ నెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపీ రాకేశ్ రాథోడ్‌కు, తనకు మధ్య ఫోన్ కాల్ వివరాలను, కాల్ రికార్డింగులను కూడా ఆమె పోలీసులకు అందజేశారు.

# అమెరికా విద్యార్థి వీసాల్లో మార్పులు... ఆ 7,000 మంది ఇండియన్స్ ఎక్కడ?




**అమెరికా :** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై కీలకంగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై కీలకంగా దృష్టి సారించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు అక్రమ వలసదారులను వారి వారి స్వదేశాలకు మిలటరీ విమానాల్లో పంపించేసిన ట్రంప్.. మరికొంతమందిని మాత్రం జైలుకు పంపించారు. ఈ సమయంలో ఇప్పుడు విద్యార్థులపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అవును... అమెరికాలో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్.. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. దీనిపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సమయంలో చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. భారత్‌తో పాటు దాదాపు 32 దేశాలకు చెందిన విద్యార్థులు విద్యార్థులు వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్ కు చెందిన జెస్సీకా ఎం.వాఘన్.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ ఛేంజ్ విజిటర్లు 2023లో వీసా గడువు ముగిసినా అమెరికాలో ఉంటున్నారని చెబుతూ.. ఈ విషయాన్ని కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. ఎఫ్.ఎం. వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో... బ్రెజిల్, కొలంబియా, చైనా, భారత్ దేశాలకు చెందిన విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారని.. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000గా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో.. మారుమూల ప్రాంతాలలో ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియన్ ఎన్ ఫోర్స్ మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమయంలో... చదువు పూర్తయిన తర్వాత ప్రతీ విద్యార్థి స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని జెస్సికా ఎం. వాఘన్ వెల్లడించారు. ఇదే సమయంలో... హెచ్-1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సికా పేర్కొన్నారు.. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలని తెలిపారు. అయితే... గ్రీన్ కార్డ్ పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్ గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ఇదే సమయంలో.. ప్రస్తుతం అపరిమితంగా ఉన్న రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలని అన్నారు. కాగా.. అమెరికా పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకునేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేయగా.. వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్ లకు ఎఫ్-1 వీసాలు వాడతారు. ఇప్పుడు ఈ వీసాలు పొందినవారు అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు.

# ఈనాడుపై రూ.50 కోట్లకు దావా వేస్తా

## :మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**అమరావతి :** తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తోన్న ఈనాడు సంస్థపై రూ.50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తోన్న ఈనాడు సంస్థపై రూ.50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తున్నట్లు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. పుంగనూరు నియోజకవర్గంలో తాను 75 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించినట్లు తప్పుడు కథనాలు రాశారని, అందుకు ఎలాంటి ఆధారాలు లేవని ఆయన ఆరోపించారు. ఆ భూమిని తాను 2001లోనే కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అండతో ఈనాడు తనపై అసత్యాలు ప్రచారం చేస్తోందని పెద్దిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన పెద్దిరెడ్డి ఈనాడు కథనాలను తప్పుబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే ఇలాంటి వార్తలు రాస్తున్నారని దుయ్యబట్టారు. తన పరువుకు భంగం కలిగించిన వార్తలు ప్రచురించినందుకు గాను పరువు నష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. మదనపల్లె కేసులో ఇదే విధంగా వ్యవహరించారని పెద్దిరెడ్డి గుర్తు చేశారు. మంగళంపేటలో తన కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్న భూములను 2001లో కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉన్నాయని చెప్పారు. ఆ భూములపై చంద్రబాబు ప్రభుత్వం గతంలో విచారణ జరిపిందని, అటవీ భూములు లేవని క్లీన్ చిట్ ఇచ్చిందని తెలియజేశారు. రికార్డులు అన్నీ తనకు అనుకూలంగా చాలా స్పష్టంగా ఉన్నాయని, కానీ ఈనాడు అన్నీ వక్రీకరించి తప్పుడు కథనాలు రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడుపై చర్యలకు కోర్టును ఆశ్రయిస్తున్నట్లు స్పష్టం చేశారు.

# వైసీపీలో మరో అసంతృప్త స్వరం.. కేతిరెడ్డి ఎందుకిలా?




**అమరావతి :** సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే పొలిటీషియన్ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి. తన అభిప్రాయాలను నిక్కచ్చిగా నిర్మొహమాటంగా చెప్పడం ఆయన స్టైల్. అధికారంలో ఉండగా, గుడ్ మార్నింగ్ ధర్మవరంతో హైలెట్ గా నిలిచిన ఆయన ఎన్నికల్లో అనూహ్యంగా ఓడిపోయారు. తాను ఎంత కష్టపడినా, ప్రభుత్వ విధానాల వల్లే పరాజయం ఎదురైందని భావిస్తున్న కేతిరెడ్డి తరచూ తన అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఇటీవల కాలంలో పార్టీ విధానాలను విమర్శిస్తూ ఆయన ప్రకటనలివ్వడం చర్చనీయాంశమవుతోంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజీనామా తర్వాత కేతిరెడ్డి పార్టీపై కేతిరెడ్డి సెటైర్లు వేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

పార్టీ విధానాల వల్ల రాజకీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని భావిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఇసుక, మద్యం విధానాల వల్లే ఓడిపోయామని వ్యాఖ్యానించిన కేతిరెడ్డి.. ఇప్పటికీ తమ పార్టీ మారలేదని తాజాగా వ్యాఖ్యానించారు. టీడీపీ కార్యాలయంపై దాడితోపాటు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు, చంద్రబాబు భార్య భువనేశ్వరి వ్యక్తిత్వంపై మాటల దాడిని గుర్తుచేసిన కేతిరెడ్డి వైసీపీ ఓటమికి ఇవే కారణాలుగా చెబుతున్నారు. ఎన్నికలు ముగిసి ఏడు నెలలు అవుతున్నా, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను కేతిరెడ్డి పదేపదే ఎత్తిచూపడం చర్చనీయాంశమవుతోంది. ఇటీవల పార్టీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా సమయంలోనూ స్పందించిన కేతిరెడ్డి.. కేసుల నుంచి తప్పించుకోడానికి సాయిరెడ్డి ఏమీ అతీతుడు కాదని చెప్పారు. సమయం చిక్కినప్పుడల్లా సొంతపార్టీపై విమర్శలు చేస్తున్న కేతిరెడ్డి.. ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని గతంలో సూచించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ పనితీరుపైనా ప్రశంసలు కురిపించారు.

ఏదిఏమైనా తాజాగా కేతిరెడ్డి వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. వైసీపీ విధానాల వల్ల తనలా కష్టపడిన ఎమ్మెల్యేలు కూడా ఓడిపోవాల్సివచ్చిందని కేతిరెడ్డి ఆవేదనగా కనిపిస్తోంది. ఇసుక, మద్యం కుంభకోణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఇప్పటికే సీఐడీ, ఏసీబీ కేసులు నమోదు చేసింది. మైనింగ్ కుంభకోణంలో అప్పటి డైరెక్టర్ వెంకటరెడ్డి అరెస్టు అయ్యారు. ఇక మద్యం కుంభకోణంపై త్వరలో అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తప్పు తమదేనన్నట్లు కేతిరెడ్డి మరోసారి కామెంట్లు చేయడం వెనుక మర్మమేంటి? అంటూ అంతా ఆరా తీస్తున్నారు.

# వైఎస్ వెంకటరెడ్డి గనుల లీజు నిలిపివేత

**కడప :** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి సమీప బంధువు వైఎస్ వెంకట్ రెడ్డికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వైఎస్సార్ కడప జిల్లా వేములలో ఆయనకు కేటాయించిన బైరటీస్ గనుల లీజును తాత్కాలికంగా నిలిపివేసింది. గనుల మంత్రి రవీంద్రకు తెలియకుండా ఆ శాఖ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయొద్దంటూ ఆదేశాలు విడుదలయ్యాయి. గత ప్రభుత్వంలో తనకు బైరటీస్ గనులు కేటాయించాలని వైఎస్ వెంకటరెడ్డి చేసుకున్న దరఖాస్తును ఆమోదిస్తూ ఈ నెల 15న గనులశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం వివాదాస్పదమైంది. ప్రస్తుత ప్రభుత్వానికి సమాచారం లేకుండా,



మంత్రికి తెలియకుండా వెంకటరెడ్డికి గనులు ఎలా

కేటాయిస్తారని టీడీపీ నేతలు లేవనెత్తారు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో మంత్రి కొల్లు రవీంద్ర వెంటనే స్పందించారు. వైఎస్సాఆర్ జిల్లా వేములలో 9.55 హెక్టార్లలో బైరటీస్ తవ్వేందుకు వెంకటరెడ్డికి అనుమతి లభించింది. గనులశాఖ డైరెక్టర్ విచక్షణాధికారంతో వెంకటరెడ్డి దరఖాస్తును పరిశీలించి ఆయన కోరిన భూములను లీజుకిచ్చారు. ఈ లీజు పత్రాలను లీజుదారుడు, మైనింగ్ ఏడీ సంయుక్తంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సివుంటుంది. అప్పుడే లీజుకు ఒప్పందం కుదిరి చట్టబద్ధత వస్తుంది. అయితే ప్రభుత్వానికి తెలియకుండా గనులను లీజుకివ్వడంపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఈ ప్రక్రియను నిలిపేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# రాష్ట్రంలో ఏపార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే సూపర్ పవర్

**దళిత, ముస్లిం, బలహీన వర్గాల గొంతుకగా దేశంలో ఎంఐఎం పార్టీ మాత్రమే గొంతేత్తుతుంది**
**బిజెపిని కరీంనగర్లో మూడుసార్లు మట్టి కరిపించిన దమ్ము ఎంఐఎంకే ఉంది**
**తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకున్న ఘనత అసదుద్దీన్ ఓవైసీదే**
**కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం**
**20 కార్పొరేటర్లు గెలిచి కరీంనగర్లో బలీయమైన శక్తిగా ఎంఐఎం పార్టీ ఎదుగుతుంది**
**రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి ఎంఐఎం ఎమ్మెల్యేను గెలిపించుకోవాలి**
**నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పిలుపు**





**కరీంనగర్, జనవరి 29:-**తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఎంఐఎం పార్టీదే మాత్రమే సూపర్ పవర్ అని, ఎంఐఎం మద్దతు లేనిదే ఆకు కూడా కదలదని, రాష్ట్ర రాజకీయాల్లో ఎంఐఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే, యూత్ ఐకాన్ మాజీద్ హుస్సేన్ అన్నారు. నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీద్ హుస్సేన్ మాట్లాడారు. మత విద్వేషాలను రగిలించే బిజెపి నాయకులు పార్లమెంటుకు వెళ్లారు. కావచ్చు కానీ నేటికి అసెంబ్లీలో అడుగు పెట్టలేదని గుర్తు చేశారు. ఈ దేశం అందరిదని ఈ దేశంలో అందరికీ సర్వసమాన హక్కులు ఉన్నాయని, బిజెపి, ఆర్ఎస్ఎస్ మాత్రం విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కులాల ప్రాతిపదికన, మతాల ప్రాతిపదికన ప్రజల మధ్య వైశామ్యాలు రగిలించే పనిలో నిమగ్నమైందన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దేశవ్యాప్తంగా దళిత ముస్లింల అభ్యున్నతి కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకగా పార్లమెంట్ వేదికగా పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో ఏ మూలకు ఎలాంటి అన్యాయం జరిగిన పేదల పక్షాన పార్లమెంట్లో అధికార పక్షాన్ని నిలదీసిన దమ్మున్న నాయకుడు బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అని పేర్కొన్నారు. అందుకే ఎంఐఎం పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు నమ్ముతూ పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. గత రెండు దఫాలుగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపిని మట్టి కరిపించిన దమ్ము ధైర్యం ఎంఐఎంకే ఉందన్నారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 25స్థానాల్లో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని, కనీసం 20స్థానాల్లో విజయం సాధించి మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. 2028 రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని పిలుపునిచ్చారు. పేదల అభ్యున్నతి కోసం, దళిత, ముస్లిం, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సమాజ హితం కోసం ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో ఎంఐఎం పార్టీ బలోపేతం కోసం, మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఏ పార్టీ నాయకుడైన ఎంఐఎం పార్టీలో చేరవచ్చు అని అన్నారు. ఎంఐఎం పార్టీ తలుపులు అందరికోసం తెరిచి ఉన్నాయని ప్రకటించారు. ఎంఐఎం పార్టీలో నిబద్ధత కలిగిన వ్యక్తులకు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే యువకులకు ఎంఐఎం పార్టీలో ఎప్పుడు తలుపులు తెరిచి ఉంటాయని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కోరుకున్న వారిని టికెట్లు కేటాయిస్తామన్నారు. ఆయా డివిజన్లో మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే కార్పొరేటర్ టికెట్ల కేటాయింపు ఉంటుంది అన్నారు.

# ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

**బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనారిటీ గురుకులాల అంకురార్పణ జరిగింది**
**సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీలో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్**

**కరీంనగర్, జనవరి 29:-**తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2025 గైడ్స్ ను కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల, బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలనుసాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతివార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 24 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగరంలో ఎంఐఎం పార్టీ నగర శాఖ కలిసికట్టుగా నగరవ్యాప్తంగా అనేకమైనటువంటి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం దారుస్సలాం ఏర్పాటు చేసి, ప్రజా సమస్యల ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి దారి చూపడం అభినందనీయమన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ నగర శాఖ చేస్తున్న ప్రజా సేవల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొనసాగించడానికి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషి చేస్తున్నారన్నారు. ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 30 పాఠశాలలను స్థాపించి, 30 వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలరే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు హాఫిజ్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఖాజా, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్ నాయకులు
అలిబాబా, అజర్ దబీర్, సర్వర్ షా బియబాని, షాకిర్ నహ్ది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్, గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చేరు :** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి లు ఆవిష్కరించారు. హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డీలర్లకు తగు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు,. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# విశాఖకు చేరుకున్న కేంద్ర మంత్రులు

## ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు

**అమరావతి,జనవరి30:**విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించినతర్వాత తొలిసారిగా కేంద్ర ఉక్కు శాఖామంత్రి కుమార స్వామి, కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విశాఖకు వచ్చారు. ఈ సందర్భంగా విశాఖ ఎయిర్పోర్టులో వీరికి కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, కూటమి నేతలు, కార్యకర్తలు అందరూ కూడా విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు. ఎయిర్పోర్టులో కేంద్ర మంత్రులకు కూటమి మహిళ నేతలు, కార్యకర్తలు పూల వర్షం కురిపించారు.

# మార్పును అందిపుచ్చుకోండి





**- వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులకు ప్రొఫెసర్ కరుణాకర్ సూచన**

**పటాన్ చెరు :** పరిశ్రమ 5.0 దిశగా పయనిస్తున్న ఈ తరుణంలో వ్యాపార ప్రక్రియల డిజిటలైజేషన్ అపారమైన మార్పులకు గురైందని, ఆ మార్పును అందిపుచ్చుకుని విజయ తీరాలను చేరుకోవాలని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) సెంటర్ ఫర్ కేస్ స్టడీ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్.బి సూచించారు. జీఎస్బీలోని మార్కెటింగ్ విభాగం ఆధ్వర్యంలో 'వ్యాపార వృద్ధి కోసం సామాజిక-వాణిజ్యంలో కత్రిమ మేధస్సు ను ప్రభావంతంగా వినియోగించడం' అనే అంశంపై నిర్వహి స్తున్న రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీ పీ)ని గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్ సహా ఆటోమేషన్, రోబోటిక్స్ సాంప్రదాయ వ్యాపార నమూనాలను సమూలంగా మారుస్తున్నా యన్నారు. ఆయా అంశాలపై మంచి అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవస్థాపకులు, వ్యాపార నాయ కులు, మార్కెటర్లు, మేనేజర్లు, ముఖ్యంగా చిన్న, మధ్య తరహా, అనధికారిక రంగాలలో పనిచేస్తున్న వారితో సహా విభిన్న వ్యక్తుల కు ప్రయోజనం చేకూర్చేలా ఈ యాజమాన్య వికాస కార్యక్ర మాన్ని రూపొందించారు. ఏఐ వారి సామాజిక-వాణిజ్య వ్యూహాల ను ఎలా విప్లవాత్మకంగా మార్చగలదో, సంబంధిత సంస్థలలో స్థిరమైన వృద్ధిని వారు ఎలా సాధించగలరో ఈ కార్యక్రమంలో వివరిస్తారు. వ్యాపార కార్యకలాపాలను వృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగనున్నది. ఇందులో పాల్గొన్న వారికి ఆయా అంశాలపై విస్తృత అవగాహన ఏర్పరచడమే గాక, ఇతర సంస్థల ప్రతినిధులతో పరిచయాలు పెంచుకోవడానికి కూడా ఉపకరిస్తోంది. ఈ ప్రారంభోత్సవంలో ఎండీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ యు.దేవీప్రసాద్, మార్కెటింగ్ చైర్ డాక్టర్ దేవిక రాణి శర్మ, పలువురు అధ్యాపకులు, దాదాపు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతరించే అంచున విలక్షణ జీబ్రాలు

## (31 జనవరి "అంతర్జాతీయ జీబ్రాల దినం" సందర్భంగా)

జీవజాతుల్లో ప్రతి జీవికి ఒక ప్రాధాన్యం ఉంటుంది. జీవ వైవిధ్య పరిరక్షణలో అన్ని జీవులు తమ తమ పాత్రను నిర్వహిస్తాయి. భూగోళంపై 8 మిలియన్లకు పైగా వృక్షజంతు జీవరాసులు ఉండవచ్చని, వాటిలో దాదాపు 2 మిలియన్లను జీవరాశులను శాస్త్రజ్ఞులు గుర్తించారని తెలుస్తున్నది. జంతుశాస్త్ర జాబితాలో ఉన్న అత్యల్ప సూక్ష్మజీవుల నుంచి అతి పెద్ద బ్లూ వేల్ వరకు అన్ని జంతువులకు ఒక్కో ప్రత్యేకత ఉన్నది. మానవ తప్పిదాలతో ఈ జీవుల మనుగడకు వందల ఏండ్లు విఘాతం కలిగితే వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ చివరకు అంతరించిపోయిన జంతువుల జాబితాలోకి చేరతాయి. ఇలా ఇప్పటి వరకు అంతరించి పోయిన జీవుల సంఖ్య వేలల్లో ఉండవచ్చని, నేటికీ దాదాపు 905 జీవులు అంతరించిపోవడం జరిగిందని రుజువు చేయబడింది. మరి కొన్ని అరుదైన జీవజాతులు అంతరించడానికి ఎంతో సమయం పట్టదని కూడా హెచ్చరిస్తున్నారు. జీవజాతులు అంతరిస్తూ పోతే, జీవ వైవిధ్యం దెబ్బతిని చివరికి మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా కావడంతో పాటు, మనిషి జాతి కూడా అంతరించే అవకాశాలు లేకపోలేదు. ఆఫ్రికా దేశాల్లో కనిపించే ఒక ప్రత్యేక జంతువులుగా జీబ్రాలకు పేరుంది. నేటి ఆధునిక మానవుడి అతి తెలివితో జీబ్రాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నట్లు, ఒక రకమైన జీబ్రాలు అంతరించే దుస్థితికి చేరాయని జంతు ప్రేమికులు, శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు.

**ఆఫ్రికా దేశాల్లో కనిపించే విలక్షణ జీబ్రాలు:**

రోడ్ల వెంట జీబ్రా క్రాసింగ్స్ ఉండడం మనం చూసాం. జీబ్రా జాతులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఏట 31 జనవరి రోజున "అంతర్జాతీయ జీబ్రాల దినం" పాటించుట జరుగుతున్నది. అంతర్జాతీయ జీబ్రాల దినం-2025 ఇతివృత్తంగా "ఏ ఫ్యూచర్ విత్ స్ట్రైప్స్" (చారలతో భవిష్యత్తు) అనబడే అంశాన్ని తీసుకున్నారు. భూగోళంపై ఉన్న విలక్షణ జంతువులుగా జీబ్రాలను గుర్తించారు. నలుపు, తెలుపు చారతో ప్రత్యేకంగా కనిపించే జీబ్రాలు గడ్డిని మేస్తూ అటవీ పర్వత ప్రాంతాల్లో నివసిస్తుంటాయి. కెన్యా, నమీబియా, అంగోలా, దక్షిణ ఆఫ్రికా దేశాల్లో కనిపించే జీబ్రాల సంఖ్య మానవ తప్పిదాలతో క్రమంగా తగ్గుతున్నట్లు గమనించారు. మానవ ప్రమేయంతో జీబ్రాల నివాస ప్రాంతాలను అక్రమించడం, మాంసం/చర్మం కోసం వేట చేయడం, జంతువుల మధ్య మనుగడ పోటీ పెరగడం, జీబ్రాల సంచరించే దారులను మూసి వేయడం, కొన్ని ప్రాంతాల్లో యుద్ధ వాతావరణాలు నెలకొనడం, అవగాహన లోపం లాంటి కారణాలతో వాటి సంఖ్య తరుగుతోంది. ఇప్పటికే 'ఖ్వగ్గా' అనబడే జీబ్రా జాతి 19వ శతాబ్దంలోనే అంతరించింది. నేడు మైదాన ప్రాంత, పర్వత ప్రాంత, గ్రేవీ అనే మూడు రకాల జీబ్రా జాతులు కనిపిస్తున్నాయి. వీటిలో పెద్దగా కనిపించే గ్రేవీ జాతి జీబ్రాలు అంతరించే అంచున ఉన్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

**జీబ్రాల ప్రత్యేక లక్షణాలు:**

నలుపు, తెలుపు చారలు కలిగిన జీబ్రాలు విలక్షణంగా కనిపిస్తూ తమ ప్రత్యేకతలను ప్రదర్శిస్తాయి. ఒక్కో జీబ్రా చారలు ఒక్కో రకంగా మానవ హస్త రేఖల వలె ఉండడం విశేషం. ఈ చారల సహాయంతోనే అడవిల్లో తమ వెంటపడే సింహాలు, హైనాలు లాంటి మాంసాహార జంతువులకు కనబడకుండా తప్పించుకోగలుగుతున్నాయి. జీబ్రాలు గంటకు 65 కిమీ దూరం ప్రయాణించగలవు. ఇవి అటవీ ప్రాంతాల్లో గుంపులుగా జీవిస్తూ, గడ్డిని తింటూ విత్తనాలను ఇతర ప్రాంతాలకు వెదజల్లుతూ జీవ వ్యవస్థ ఆరోగ్యానికి దోహదపడుతున్నాయి.

అంతర్జాతీయ జీబ్రాల దినం వేదికగా జీబ్రాల సంరక్షణ చర్యలు, వాటి ప్రాధాన్యం, జీవ వైవిధ్య అవసరాన్ని వివరించడం, జీబ్రా చారలు కలిగిన వస్త్రాలు ధరించడం, వేటల నిషేధ చట్టాలను పటిష్టంగా అమలు పరచడం, విద్యాలయాల్లో పోటీల నిర్వహణ, సామాజిక మాద్యమాల్లో ప్రచారాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం సముచితంగా ఉంటుంది. జీబ్రా జాతుల మనుగడ కొనసాగే విధంగా ప్రపంచ మానవాళి కృషి చేయాలని కోరుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# కేంద్ర బడ్జెట్ లో కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలి

**కాజీపేట లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి వేలాదిమంది యువతకుఉపాధి ఉద్యోగాలు కల్పించాలి కరోనా లో రద్దు అయిన రైళ్ళను,కొల్హాపూర్ ఎక్స్ప్రెస్ ను తిరిగితక్షణం పునరుద్ధరించాలి సెంటర్ రైల్వే డిఆర్ యుసిసి మెంబర్ వై. శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 30.**
కొత్తగూడెం 2025 సంవత్సరం ఫిబ్రవరి 1వ, తారీఖున కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్ లో కొత్తగూడెం కేంద్రంగా నిర్మించే కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన తక్షణమే నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని సౌత్ సెంట్రల్ రైల్వే డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ కు మరియు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు మెయిల్స్ ద్వారా వినతి పత్రాలను పంపించడం జరిగిందిఅట్లాగే కరోనాలో రద్దయిన రైళ్లను, కొలహాపూర్ ఎక్స్ప్రెస్ రైలును తిరిగి తక్షణం ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారుఅదేవిధంగా కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం నుండి డోర్నకల్ వరకు డబుల్ ట్రాక్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని, అమృత్ భారత్ నిధుల ద్వారా నిర్మిస్తున్న రైల్వేస్టేషన్లఆధునీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అదేవిధంగా పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడీకి కొత్తగూడెం నుండి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని భద్రాచలం రామాలయానికి భక్తుల సౌకర్యార్థం రైల్వే లైన్ తో పాటు ప్రత్యేక రైలును నడపాలని శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రులకు సెంట్రల్ రైల్వే అధికారులకు విన్నవించారు.



## ఏఎంసీ చైర్మన్ నానమ్మ ద్వాదశ దిన కర్మలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు,....



**కోరుట్ల , జనవరి 30:**
కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నల అంజిరెడ్డి నానమ్మ ఇటీవల మృతిచెందగా ఐలాపూర్ గ్రామంలోని మృతురాలి స్వగృహంలో ఈరోజు ద్వాదశ దినకర్మ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని మృతురాలికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం కే డి సి సి బి మాజీ డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్ శశిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు రెండవ విడత మంజూరు

**- యేముల పుష్పలత పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

**హుజూరాబాద్, జనవరి 30:**
హుజూరాబాద్ నియోజకవర్గం దళితుల ఆకాంక్ష మేరకు నియోజకవర్గంలో ఆగిపోయినటువంటి దళిత బంధు రెండో విడత నిధులను ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, దళితుల కోసం కృషి చేసినటువంటి మాజీమంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితెల ప్రణవ్ కి హుజూరాబాద్ పట్టణ మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు రెండో విడత రాక హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, వారి ఇబ్బందులను గుర్తించిన ప్రణవ్ బాబు కవంపల్లి సత్యనారాయణ, పొన్నం ప్రభాకర్, సీఎం దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి హుజూరాబాద్ నియోజకవర్గం దళితుల మనోభావాలను అర్థం చేసుకొని రెండో విడత మంజూరు చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామని, హుజూరాబాద్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో సంబరాలు నిర్వహించడం జరిగిందని హుజూరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత తెలిపారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బియ్యం వితరణ

**హుజూరాబాద్, జనవరి 30:**
హుజూరాబాద్ పట్టణంలో గురువారం రోజున మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా హుజూరాబాద్ కి చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ బియ్యం వితరణ చేశారు. ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన పల్లెవేణి దాసుకు 25 కిలోల రైసు బ్యాగు అందజేశారు. పల్లవేని దాసు అనే వ్యక్తి, చిన్న రేకుల రూములో కిరాయికి నివాసం ఉంటు గత ఆరు సంవత్సరముల నుండి మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమై దుర్భర జీవితము కొనసాగిస్తున్నాడు. ఈయనకు నెలకు 2000 వృద్ధాప్య పెన్షన్ మాత్రమే వస్తుంది. ఈ పెన్షన్ ఆయన మందులకు సరిపోవడం లేదు. లేవలేని పరిస్థితిలో ఉన్న భర్తకు సేవలు చేస్తూ, పూట



గడవడం కోసం భార్య శకుంతల ఇతర ఇండ్లలో మిగిలిన చలి అన్నము తెచ్చుకొని జీవనము గడుపుచున్నారు. వీరి పరిస్థితిని గమనించిన గంగిశెట్టి జగదీశ్వర్ 25 కిలోల బియ్యం బ్యాగును మరోసారి అందజేశారు. గతంలో రెండు మాసాలకు సరిపడు గాసము కూడా అందించారు. దాతలు ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని వారు తెలియజేశారు. మన ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసిన లిస్టులో తన పేరు లేదని దయచేసి రెండవ లిస్టులో తన పేరు చేర్చి ఆపదలో ఉన్న ఈ ముసలి జంటను ఆదుకోవాలని ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్, రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డకట్టే ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు

**విమానం కూలిన నదిలో మైనస్ డిగ్రీ**
**నదిలో పడ్డవారు బతకడం కష్టమే అంటున్న అధికారులు**

**వాషింగ్టన్,జనవరి30:** అమెరికా రాజధాని వాషింగ్టన్ సమీపంలో విమానం-హెలికాప్టర్ ఢీకొన్న ఘటనలో బాధితులకు మరో ముప్పు పొంచి ఉంది. ఆ శకలాలు పడిన పోటోమాక్ నదిలో ఉష్ణోగ్రతలు -1 నుంచి -2 సెల్సియస్ వరకు ఉండొచ్చని అక్కడి నేషనల్ వెదర్ సర్వీస్ పేర్కొంది. దీనివల్ల ఒక్కసారిగా బాధితుల శరీరాలు కోల్డ్ షాక్కు గురికావచ్చని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఊపిరాడకపోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లేదా హైపర్ రీవెంటిలేషన్ వంటి పరిస్థితి తలెత్తొచ్చు. దీంతో వారు స్పందించే వేగం తగ్గిపోయి.. హృదయ స్పందన, రక్తపోటులో తీవ్రమైన మార్పులకు గురికావచ్చని వెదర్ సర్వీస్ విభాగం వెల్లడించింది. వారు అధిక సమయం అదే నీటిలో ఉంటే.. హైపోథెర్మియా అనే పరిస్థితికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నట్లు చెబుతున్నారు. గాలితో పోలిస్తే మనిషిలోని ఉష్ణోగ్రతను నీరు 26 రెట్లు వేగంగా తగ్గిస్తుంది. శరీరం కంటే నీటి ఉష్ణోగ్రత చాలా తక్కువ కావడంతో కేవలం మూడు నిమిషాల్లోనే మానసికంగా బాగా కుంగిపోతారు. కేవలం 15 నిమిషాల్లో స్పృహ కోల్పోయే అవకాశం ఉంది. అటువంటి వాతావరణంలో గాయపడిన వ్యక్తులు 30 నుంచి 90 నిమిషాలు మాత్రమే బతికే అవకాశం ఉన్నట్లు వెదర్ సర్వీస్ వెల్లడించింది. రీగన్ ఎయిర్పోర్టులో రన్వే వైపు ప్రయాణిస్తుండగా.. విమానాన్ని అమెరికా ఆర్మీకి చెందిన బ్లాక్హాక్ హెలికాప్టర్ ఢీకొన్నట్లు తెలుస్తోంది. దీంతో అమెరికన్ ఈగల్ ÷÷-లట్ 5342 రెండు ముక్కలుగా విరిగిపోయి కూలినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. మరోవైపు హెలికాప్టర్ తల్లకిందులుగా పడినట్లు పేర్కొన్నారు. ఈ బ్లాక్హాక్ వర్జీనియాలో ఫోర్ట్ బెల్వోయి స్థావరం నుంచి సైనికులతో వస్తున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాద వివరాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయనే స్వయంగా గాలింపు చర్యలను పర్యవేక్షిస్తానని వెల్లడించారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు రీగన్ ఎయిర్పోర్టు కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. ఇక్కడికి రావాల్సిన విమానాలను మరోచోటికి మళ్లించారు. అమెరికాలోనే అత్యంత రద్దీ రన్వే రీగన్ ఎయిర్పోర్టులోనే ఉంది. దీనిపై నుంచి నిత్యం సగటున 800 విమానాలు టేకాఫ్ అవుతాయని ఎన్బీసీ న్యూస్ పేర్కొంది. పైలట్లకు ఇక్కడ ల్యాండింగ్, టేకాఫ్ అత్యంత సవాళ్లతో కూడుకున్నదని నిపుణులు చెబుతున్నారు.
ఈ ప్రమాదానికి గురైన బ్లాక్ హాక్ హెలికాప్టర్ను శిక్షణకు వాడుతున్నట్లు అమెరికా సైనిక వర్గాలు ధ్రువీకరించాయి. విమానాన్ని ఢీకొన్న సమయంలో కూడా అందులో శిక్షణ ఇస్తున్నట్లు తేలింది. ఇది 12వ ఏవియేషన్ బెటాలియన్కు చెందినదిగా తేలింది.

# విమాన ప్రమాదంపై ట్రంప్ దిగ్భ్రాంతి

**వాషింగ్టన్,జనవరి30:** వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, హెలికాప్టర్ ఢీకొని ఆ రెండూ నదిలో కూలిపోయిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'విమానాశ్రయానికి వెళ్లే దారిలో విమానం సరైన దిశలో ఉంది. కానీ హెలికాప్టర్ చాలాసేపు నేరుగా విమానం వైపు వెళ్లింది. ఆకాశం నిర్మలంగా ఉంది. విమానం లైట్లన్నీ వెలుగుతున్నాయి. కానీ హెలికాప్టర్ కిందికో, మీదికో, పక్కకో ఎందుకు వెళ్లలేదు. విమానాన్ని చూశారా అని అడిగే బదులు ఏం చేయాలో కంట్రోల్ రూమ్లోని సిబ్బంది ఎందుకు చెప్పలేదు. ఇది పూర్తిగా నివారించదగ్గ ప్రమాదం. ఇలా జరగడం ఏమాత్రం సరిగా లేదు' అని ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. విమానం ల్యాండింగ్కు ఏటీసీ క్లియరెన్స్ ఇవ్వగా.. సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్కు సమాచారమిచ్చారు.

# ప్రజలు కేసీఆర్ను రోజూ గుర్తు చేసుకుంటున్నరు : నిరంజన్రెడ్డి

**హైదరాబాద్,జనవరి30:**తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు.. కానీ ఈ రాష్ట్ర ప్రజలు ప్రతిరోజు కేసీఆర్ను గుర్తు చేసుకుంటున్నారు అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ను కోరుకుంటుంటే.. కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ రైతు అధ్యయన కమిటీ చైర్మన్ నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. రాష్ట్రంలో వివిధ రకాల పంటలు పండించిన రైతులు, మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. కేసీఆర్ హయంలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాం. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర రావడం లేదు. రైతు భరోసా రాక, రుణమాఫీ జరగక నిరాశతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులపైన రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టాం. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించి, కొంత ఆర్థిక సాయం అందజేశాం. మేము రైతులను పరామర్శిస్తుంటే కాంగ్రెస్ పార్టీ అక్కసు వెళ్లగక్కుతుంది. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదు. ప్రజా పాలనలో పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి పరిపాలన చేస్తున్నారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. రాజ్యాంగ విలువలు పట్టించుకోకుండా.. రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న వ్యక్తి రాహుల్ గాంధీ. రాజకీయాలు మాట్లాడకూడని చెప్పిన స్పీకర్ రాజకీయాలు మాట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ ఆశయాలకు వారసులమని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు. మహాత్మా గాంధీ అబద్ధాలు చెప్పొద్దని అనేవారు.. కాంగ్రెస్ నాయకులు మాత్రం రోజు అబద్ధాలు మాట్లాడుతున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలపై స్పందిస్తాం.. కానీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను మేము పట్టించుకోం అని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

# వేములవాడలో లారీ బీభత్సం

**వేములవాడ,జనవరి30:**వేములవాడలో లారీ బీభత్సం సృష్టించింది. గురువారం ఉదయం పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులోని మహాలక్ష్మి వీధిలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. అక్కడితో ఆగని లారీ.. మూలవాగు వంతెనపై డివైడర్లను ఢీకొట్టి.. తిప్పాపూర్లోని కదిరే రాజమల్లయ్య దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో రాజ మల్లయ్య బైక్ కన్సల్టెన్సీలోని ఐదు వాహనాలు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఓ కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోని గర్జనపల్లి చెందిన అజ్మీరా కల్యాణ్ నాయక్(29) నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి 7 వ బెటాలియన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో కల్యాణ్ నాయక్ను లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో మృతుడి స్వగ్రామం గర్జనపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుష్మ, కుమార్తె అభియుక్త, కుమారుడు అభిషేక్ ఉన్నారు.

# 27 ఎకరాల్లో రూ. 2వేల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి

**30 డిపార్టుమెంట్లు, 2వేల పడకలు**

**హైదరాబాద్,జనవరి30:**హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్లో 27 ఎకరాల్లో దాదాపు 2వేల కోట్ల అంచనా వ్యయం తో ఈ కొత్త ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. 30 డిపార్ట్మెంట్లు, 2వేల పడకలు, ఫిజియోథెరపీ, డెంటల్, కాలేజ్లు, హాస్టల్ వసతితో ఆసుపత్రి నిర్మాణం జరగనుంది. అడ్డంకులు దాటుకొని శంకుస్థాపనకు సిద్ధం అయింది ఉస్మానియా జనరల్ ఆసుపత్రి. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా హెలిప్యాడ్ వసతి,ఆసుపత్రి మురుగు నీరు శుద్ధి చేసేందుకు ప్లాంట్, విశాలమైన పార్కింగ్ ఫెసిలిటీ తో కొత్త ఆస్పత్రి అందుబాటులోకి రానుంది. శనివారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ప్రతి డిపార్ట్మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులో ఉంటాయన్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్ప్లాంటేషన్ విభాగం కొత్త ఉస్మానియాలో అందుబాటులోకి రానున్నాయి. పేషెంట్ల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లో ఓపీ సేవలు అందించాలని పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్, కనీసం రోజూ 3 వేల నుంచి 5 వేల మంది పేషెంట్లు వచ్చే అవకాశం ఉన్నందున, ఇందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం జరగనుంది.ఓపీ కోసం గంటల తరబడి లైన్లో నిలబడే ప్రసక్తే ఉండకుండా నిర్మాణం. కొత్త ఉస్మానియాలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీ కాలేజీలు అందుబాటులోకి..స్టూడెంట్ల కోసం హాస్పిటల్ ఆవరణలోనే హాస్టల్స్ను నిర్మనం. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియం అందుబాటులోకి రానుంది.

# ఏపీలో వాట్సాప్ సేవలను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

**వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను సంప్రదించాలని సూచన**

**అమరావతి,జనవరి30:**ఆంధ్రప్రదేశ్లో వాట్సప్ సేవలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఇక నుంచి ప్రభుత్వ ధృవ పత్రాలన్నీ వాట్సప్ ద్వారానే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వాట్సప్ సేవల కోసం నెంబర్ను విడుదల చేశారు మంత్రి లోకేష్. వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను అనౌన్స్ చేశారాయన. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది ఏపీ సర్కార్. మొదటి విడతలో 161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారు. ఈ తొలి విడతలో దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందిస్తారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పని చేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేటస్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందాలనుకునే వారి కోసం ప్రభుత్వం ఒక నెంబర్ అనౌన్స్ చేసింది. 9552300009 ద్వారా వాట్సప్లో ప్రభుత్వ సేవలను పొందవచ్చునని మంత్రి లోకేష్ తెలిపారు.

# ఏపీ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ

అమరావతి,జనవరి30:ఆంధ్రప్రదేశ్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్కార్ విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు.

## జాతిపిత మహాత్మా గాంధీజీకి ఘన నివాళి



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 30 :** సత్యాగ్రహమే ఆయు దంగా, అహింస మార్గంలో పోరాడి జనవరి 30వ తేదీన తుపాకీ తూటాలకు బలయ్యారు. యావత్ భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన మహానేత... ప్రతి ఊర్లో బోసి నవ్వులు నవ్వుతూ గాంధీజి విగ్రహాలు దర్శనమిస్తూ ఉంటాయి. కరెన్సీ నోట్ పై ప్రతిరోజు ప్రతి ఒక్కరి పర్సులో గాంధీజీ ఉంటారనేది నగ్న సత్యం.. సాలూరు పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం వారు సంఘం వారు గాంధీజీ విగ్రహానికి దండలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండవిల్లి సాంబశివరావు, రాపాక నాగసాయి, ఇందుపూరి నారాయణరావు, బలభద్రపాత్రుని శ్రీను ఇంకా ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

## కౌటాల సర్కిల్ కార్యాలయంలో పోలీసుల పత్రిక సమావేశం



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 30** :కొమరం బీమ్ ఆసిఫా బాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంలోని ఏటిగూడ గ్రామానికి చెందిన ఫిర్యాదు భర్త తేదీ 16జనవరి 2024 రోజున అనారోగ్యంతో మృతి చెందినాడు, వారి కుల ఆచారం ప్రకారము శవమును గ్రామ శివారులోని వారి పత్తి చేసులో తేదీ 17జనవరి 2025 రోజున ఉదయం పూట పూడ్చి పెట్టినారు, తేదీ 29జనవరి 2025 ఉదయం అందాజ 06:00 గంటలకు ఫిర్యాది పెద్ద కుమారుడు, అతని ఫ్రెండ్ కలిసి కాలకృత్యాలు తీసుకొనుటకు పత్తి చేను వైపు వెళ్ళినారు, శవం పూడ్చిపెట్టిన వద్ద నుండి దుర్వాసన వచ్చిందని,ఇద్దరు కలిసి వెళ్లి చూడగా శవం పూడ్చపెట్టిన కందకమును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు,మళ్లీ తవ్వి శవంను కోసి పుడచకుండా వుంచినారు. అక్కడి నుండి దుర్వాసన వచ్చిందని ఇంట్లో తెలుపగ, చుట్టాలు అందరూ కలిసి అక్కడికి వెళ్ళి చూడగా శవం కందకం లో చేతులు కోసి వున్నవి. తర్వాత ఈ విషయంపై మేము ఆరా తీయగా గత కొన్ని రోజుల నుండి మా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గేడం రావుజీ ఏ రాహెూజి ఇంటికి కొత్త వ్యక్తులు కార్లలో రావడం పోవడం చేస్తున్నారు, దీనిపై అనుమానంతో ఫిర్యాది వారు గ్రామానికి చెందిన కొందరి పై నిన్న తేదీ 29.జనవరి 2025 రోజున బెజ్జూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు యిచ్చినారు. కేసు దర్యాప్తు లో భాగంగా ఈ రోజు బెజ్జూర్ ఎస్సైప్రవీణ్ కుమార్ కుశ్నపల్లి గ్రామా శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారులో అయిదుగురు కొత్త వ్యక్తులు ఉండగా వారిపై అనుమానముతో వారిని విచారించగ వారి వివరాలు,ఏ 1) ఇనుగుర్తి రమేష్ (తండ్రి )సీతయ్య,( గ్రామం )గొల్లవాడ, బెజ్జూర్ గ్రామం మండలం.ఏ 2) కాసరపు పరమేశ్వర్ (తండ్రి )నారాయణ,(గ్రామం )రామ్ నగర్, కరీంనగర్.

ఏ 3) ఆత్రం శంకర్ (తండ్రి) బక్కయ్య,( గ్రామం )గబ్బాయి గ్రామం.ఏ 4) గెడం రావుజీ ఏ రహెూజ్ (తండ్రి )మల్లయ్య, (గ్రామం) ఏటిగూడ గ్రామం.ఏ 5) గొల్లె రాజు (తండ్రి) లక్ష్మీరాజం, (గ్రామం) కొక్కెరకుంట గ్రామం, రామడుగు మండలం, కరీంనగర్, అని వారి వివరాలు తెలిపి, ఒకేసారి వారు అందరూ కలిసి గుప్త నిధులు తవ్వడానికి మరియు క్షుద్ర పూజలు కొరకు శవమును తవ్వి అందులోనుండి 5 బొక్కలు తీసుకున్నాము అని వారి నేరాన్ని ఒప్పుకున్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు మరియు అవగాహన సదస్సు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:జనవరి 30, :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో గురువారం రోజున కుష్టు వ్యాధిగ్రస్తులకు గుర్తింపు మరియు అవగాహన సదస్సును నిర్వపి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులు భయపడ వలసిన అవసరం లేదని, మొదటిలోనే వ్యాధిని గుర్తించి స్థానిక ప్రభుత్వ దవఖానలో చికిత్స తీసుకున్నట్లయితే నయం అవుతుందని అన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, గుర్తింపు చర్యలను గురించి పి. హెచ్.సి ముందు ర్యాలీ ద్వారా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ కమల, ఫార్మసిస్టు ఐఏఎస్,ల్యాబ్ టెక్నీషియన్ రాజావర్ధన్, మరియు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాల తొలగింపు
### కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :,జనవరి 30** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించడం జరిగిందని, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ వెనుక గల సర్వేనెంబర్ 143లో మున్సిపల్ నైట్ షెల్టర్ కొరకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన బేస్ మెంట్, రోడ్డును ఆక్రమించి చేపట్టిన షెడ్ తోపాటు ఇట్టి భూమిలో రోడ్డును ఆక్రమించే నిర్మించిన నిర్మాణాన్ని తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని, నిబంధనలు ముల్లంగించినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ., పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఎస్. ఐ., మున్సిపల్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నువ్వులను రోజూ గుప్పెడు తినండి..
## ఎన్నో అద్భుతాలు జరుగుతాయి..!



**హైదరాబాద్,జనవరి30:** పిండి వంటకాలు అంటే అందరికీ సహజంగానే ఇష్టం ఉంటుంది. ఈ క్రమంలోనే మనకు తినేం దుకు అనేక రకాల పిండి వంటలు అందు బాటు లో ఉన్నాయి. అయితే బయట మార్కె ట్లోనూ మనకు స్వగృహ ఫుడ్స్లో రకరకాల పిండి వంట లను తయారు చేసి విక్రయి స్తుంటారు. ఇక ఎవరి ఇష్టానికి తగినట్లు స్వీట్ లేదా కారం ఆహారాలను కొని తింటుంటారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మహాత్మా గాంధీకి వినతి పత్రం

**ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి 420 గా మిగిలిన ప్రభుత్వం అక్కినేపల్లి జానకి రామాచారి, తాళ్లూరి శ్రీనివాస్**



**చిలుకూరు : జనవరి 30,** :చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్య తిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. చిలు కూరు మండల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి మండల సమన్వయకర్త తాళ్లూరు శ్రీనివాసు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ, ఆరు క్లారిటీ పథకాలను అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసిందని, ప్రజా పాలన పేరుతో రైతు భరోసా పథకంతో 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి 12,000 రూపాయలకు కుదించి మోసం చేసిందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో రైతు కూలీలకు 12 వేల రూపాయలతో పథకం తీసుకొచ్చి అర్హులను కూడా అనర్హులుగా గుర్తించి మోసం చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ప్రభుత్వం వచ్చి 420 రోజులు అవుతుందని 420 హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, పథకాల పేరుతో అర్హులను కూడా అనర్హులుగా చేసి పైశాచిక ఆనందం పొందుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిచో ప్రజాపోరాటాలు ఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ మండల అధ్య క్షులు బత్తిని శంకర్ గౌడ్ గుంజ వెంకన్న, వనపర్తి జానకిరాములు, యగ్గడి శ్రీను తాలూరి చిన్న శ్రీను, గుంజ రాము, రేమిడాల అశోక్, నెమ్మాది రవి, యగ్గడి లింగయ్య, నాగటి కొండలు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమాన్ని తెలియజేసిన బీఆర్ఎస్ శ్రేణులు



**చెన్నారావుపేట: 30 జనవరి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పిస్తూ నిరసన కార్యక్రమం తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అబద్ధపు మాటలతో నెరవేర్చలేని హామీలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ మురళి నాయక్ మాట్లాడుతూ: కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని, తప్పుడు మాటలతో ప్రజలు నమ్మి ఓటేస్తే నటింట ముంచినందుకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 420 రోజుల్లో ప్రజల సమస్యలు ఏం నెరవేర్చారని, ఏమి అభివృద్ధి చేశారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ మురళి నాయ క్, బుర్ర సుదర్శన్ గౌడ్, గుర్రం రవి, భూక్య రవీందర్, బర్రెల యాకయ్య, ముర్రి కట్టయ్య, అబా దాసి భాస్కర్, మరపల వీరస్వామి, బోడ బాలు, భూక్య బాల్ సింగ్, కన్నం సత్య, పాషా, మండల వీరస్వామి, మల్లయ్య, శ్రీను.ప్, లక్ష్మణ్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పరధ్యానంతో డ్రైవింగ్ చేయకు ప్రమాదానికి గురికాకు అమ్మ జన్మనిస్తుంది హెల్మెట్ పునర్జన్మనిస్తుంది






**భద్రాచలం:జనవరి 30,** :రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకుమరియు భద్రాచలం రామాలయం ఆటో యూనియన్, బస్టాండ్ ఇన్ గెట్ ఆటో యూనియన్, టాక్సీ స్టాండ్ యూనియన్ రోడ్ సేఫ్టీ భద్రత నియమాలు. పాటించవలసిన జాగ్రత్తలపై 30 వ రోజు అయినందువలన రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య ద్విచక్ర వాహనదారులకు, కార్ డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, లారీ డ్రైవర్లకు, బస్సు డ్రైవర్లకు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రహదారి భద్రత పై అవగాహన సదస్సు, వాహనాలు వినియోగించడం, ట్రాఫిక్ రూల్స్ అనుసరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, రోడ్డు ప్రమాదాల నివారణకు ఇవి పాటించవలసిన అంశాలు. మద్యం సేవి ంచి వాహనాలు నడపడం, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవ గాప ాన కల్పించారు ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు తప్ప కుం డా పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు.ప్రతీ ఒక్కరు బాధ్య తయూ తంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## రేవంత్‌రెడ్డి అధికారం కోసమే బూటకమే హామీలు : గొంగిడి సునీత

**హైదరాబాద్,జనవరి30:** సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేందుకు బూటకపు హామీలు ఇచ్చాడని, తెలంగాణలో 420 హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ చార్ సౌ బీస్ పార్టీగా మారిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తీవ్ర విమర్శలు చేశారు. దొంగ గాంధీలు తెలంగాణకు వచ్చి తప్పుడు డిక్లరేషన్లు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి 420 రోజులు నిండాయి. హామీలు అమలు చేయలేకపోతున్న కాంగ్రెస్ పార్టీకి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్మాగాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించాం. గాంధీ విలువలు కేసీఆర్ పాటిస్తే కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. కేసీఆర్‌పై అబద్దాలు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్‌ను మించిపోయారు అని గొంగిడి సునీత మండిపడ్డారు. ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అశోక్ నగర్‌లో నిరుద్యోగులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## విధులకు ఆటంకం, వ్యక్తి అరెస్టు




**గుర్రంపోడు: జనవరి 30** :గుర్రంపోడు మండలం లక్ష్మీదేవి గూడెం గ్రామ శివారులో తెలంగాణ ట్రాన్స్కోకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు గురు వారం 400కేవి లైన్ వేస్తుండగా బుర్రి పద్మ అనే మహిళా విధులకు ఆటంకం కలిగిస్తూ, మీరు పని చేస్తే మందు తాగి చస్తా అని బెదిరి స్తుండగా, విద్యుత్ ఏడీఈ వనపర్తి వీరస్వామి పోలీసులకు ఫిర్యాదు చేసారు. సిబ్బందితో ఎస్సై మదు ఘటనా స్థలికి వెళ్ళగా బుర్రి పద్మ పోలీసు వారిని కూడా బెదిరిస్తూ పురుగుల మందు తాగడానికి ప్రయత్నించగా ఆపడానికి వెళ్లిన హెూంగార్డు సుజాత చేతిని బలంగా కొరికింది. దీంతో బుర్రి పద్మను అదుపులోకి తీసుకొని గుర్రంపోడు పోలీసులు రిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటానని ఎస్సై మదు అన్నారు.

### మహా శివరాత్రి ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలి..
## అధికారులకు ఈవో ఆదేశం

**శ్రీశైలం :** మహా శివరాత్రి జాతరకు ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు ఆదేశించారు. క్షేత్ర పరిధిలోని వివిధ ప్రాంతాలను అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. అనంతరం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సరఫరా, క్యూలైన్ల నిర్వహణ, విద్యుద్దీకరణ, తాత్కాలిక శౌచాలయాలు, పాతాళగంగలో స్నానఘట్టాల ఏర్పాట్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు వచ్చే జిల్లా యంత్రాంగానికి అవసరమైన వసతి ఏర్పాట్లతోపాటు విధుల్లో ఉండే సిబ్బందికి అల్పాహార వసతులను ప్రత్యేకంగా తెలుసుకున్నారు. అదే విధంగా యాత్రికుల అత్యవసర సేవల కోసం ప్రత్యేక దృష్టి ఉంచి తగిన ఏర్పాట్లను సమకూర్చడంలో అలసత్వం వహించవద్దని అన్నారు. సమాచార సూచిక బోర్డులను విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీ ప్రాంతం నుంచి కాలినడకన వచ్చే భక్తులకు మంచినీరు, అల్పాహారాలు వంటి ఏర్పాట్లతోపాటు అటవీశాఖ అధికారుల సూచనలు నిబంధనలను అమలు పరిచేలా భక్తులకు తగు సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1 వరకు జరిగే బ్రహ్మోత్సవాల నిర్వహణకు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైదిక కమిటీ సభ్యులు, యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు పాల్గొన్నారు. సంస్కృతీ సాంప్రదాయాల నిలయంశ్రీశైల మహాక్షేత్ర వైభవాన్ని యాత్రికులకు తెలియపరిచేందుకు విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాలు ఎంతో విలువైనవని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయమని ఈవో శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ పీఠాధిపతి డాక్టర్ ఎం శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డీ విశ్వనాథ్‌శాస్త్రి, డాక్టర్ పీ మురళీధర్‌రెడ్డి, మ్యూజియం కన్సర్‌వేటర్ రమేశ్‌బాబు తదితర అధికార బృందం ఈవోను కలిసి వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో వారితో మాట్లాడుతూ వేల సంవత్సరాల చరిత్ర కలిగిన క్షేత్ర వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ భావితరాల వారికి తెలియజేసేలా ప్రత్యేక మ్యూజియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అదే విధంగా ఇప్పటి వరకు చేసిన పరిశోధనలు, సెమినార్లు, ఆచార్యుల వివరాలు తెలుసుకుని క్షేత్ర దర్శనానికి వచ్చే వారికి ప్రత్యేకంగా గైడ్‌లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.



## ఇజ్రాయెల్ మహిళను రెడ్‌క్రాస్‌కు అప్పగించిన హమాస్.. వేలాది మంది చుట్టుముట్టడంతో భయంతో వణికిన అర్బెల్



**గాజా:** పాలస్తీనాలోని గాజాలో బంధించిన ఇజ్రాయెలీయులను రెడ్‌క్రాస్‌కు హమాస్ అప్పగించింది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ మహిళ అర్బెల్ యెహౌద్‌ను వేలాది మంది పాలస్తీన్లు, ఆయుధాలు ధరించిన హమాస్ యోధులు చుట్టుముట్టారు. దీంతో ఆమె భయంతో వణికిపోయింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఏడాదిన్నర కాలంగా యుద్ధం కొనసాగుతున్నది. ఒప్పందం మేరకు ఇరువురి చెరలో ఉన్న బందీల విడుదల కోసం జనవరి 19 నుంచి కాల్పుల విరమరణ అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా ఏడుగురు బందీలను హమాస్ గురువారం విడుదల చేసింది. 29 ఏళ్ల అర్బెల్ యెహౌద్ సహా ఇద్దరు ఇజ్రాయెలీయులు, ఐదుగురు థాయ్ జాతీయులను రెడ్‌క్రాస్‌కు అప్పగించింది.కాగా, హమాస్ మాజీ నాయకుడు యాహ్యా సిన్వర్ నివాస శిథిలాల నుంచి తరలించిన ఇజ్రాయెలీ మహిళ అర్బెల్ యెహౌద్‌ను వేలాది మంది పాలస్తీనియన్లు, హమాస్ సాయుధులు చుట్టుముట్టారు. దీంతో వారి మధ్య నుంచి భయంతో భయంతో వణుకుతూ అతి కష్టంగా రెడ్‌క్రాస్ వాహనం వద్దకు ఆమె చేరింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు దీనిపై స్పందించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నవధాన్యాల విత్తన బ్యాంకు ను సిద్ధం చేయాలి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,జనవరి 30,** ప్రకృతి సేద్యం చేయాలంటే నవధాన్యాలు కలియ దున్నటమే మొదటి మెట్టని దీనివలన భూమిలో భూసారంగా పిలవబడే సేంద్రియ కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల ఆవశ్యకత మరియు వినియోగం తగ్గుతుందని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ కే. ప్రకాష్ అన్నారు ముందుగా కర్రివలస, అమ్మ వలస గ్రామాలలో అమలవుతున్న ప్రకృతి సేద్య కార్యక్రమాలను పరిశీలించారు ఈ సందర్భంగా రైతులు, కేడర్ తో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించినప్పుడే ప్రకృతి సేద్య ఫలితాలు ప్రజలకు అందుతాయని దానికోసం కృషి చేయాలని సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు అలసత్వం వహించిన వాళ్లను తొలగిస్తామని తెలిపారు 365 రోజులు నేలను కప్పి ఉంచాలంటే పీఎండీఎస్ ( ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ) పద్ధతిలో నవధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు రబీ సీజన్ లో నవధాన్యాలను సాగు చేసుకుంటే ఖరీఫ్ సీజన్ కు ఆ విత్తనాలు ఉపయోగపడే విధంగా విత్తన బ్యాంకును రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు అనంతరం పీ.కోనవలస రైతు లీలా ప్రసాద్ తన నాలుగు ఎకరాల కొబ్బరి తోటలో 24 రకాల విత్తనాలతో వేసిన పిఎండిఎస్ నవధాన్య సాగును పరిశీలించారు. పీఎండిఎస్ నవధాన్య సాగుతో లాభాలు :1. సేంద్రియ కర్బన శాతం భూమిలో పెరుగుతుంది 2. పలు పంటలు వేర్ల వ్యవస్థలు ఉండడం వలన పంటకు కావలసిన అనేక రకాల పోషకాలు అందుతాయి3. జీవ వైవిధ్యం పెరగడం వలన మిత్ర పురుగుల సంఖ్య అభివృద్ధి చెందుతుంది.4. పిఎండిఎస్ నవ ధాన్య సాగు వలన మొండి కలుపుగా భావించే తుంగ గరిక, వయ్యారిభామ వంటి కలుపు అదుపులో ఉంటుంది 5. రసాయన ఎరువులు పై ఖర్చు తగ్గుతుంది6. ఆరోగ్యవంతమైన పంటల అభివృద్ధి జరుగుతుంది7. భూమిలో గాలి నీరు సమపాలలో నిలిచి ఉంటుంది8. వర్షాధార భూములలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది 9. భూమి భౌతిక మరియు రసాయన స్వభావం మెరుగుపడుతుంది కాబట్టి రైతులందరూ ముఖ్యంగా మహిళ సమైక్య సంఘ రైతులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే .తిరుపతిరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన



**జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం**

**మద్నూర్: జనవరి 30,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే దిష్టిబొమ్మను మద్నూర్ లో బీజేపీ నాయకులు గురువారం రోజున దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలా ధ్యక్షుడు తెప్పవార్ తుకారం మాట్లాడుతూ:- హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మా ట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రౌత్ వార్ కృష్ణ పటేల్, ఓబీసీ జుక్కల్ నియోజకవర్గ కన్వీనర్ తుల వార్ సంతోష్, సాక్కర్ల వార్ బాలకిషన్, కంచన్ వార్ యాదవ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ అహింసా మార్గాలే గాంధీ ఆయుధాలు



**ములుగు జిల్లా, ఏటూరు నాగారం మండలం. జనవరి30 :** ఏటూరు నాగారం మండల.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల. నందు చరిత్ర విభాగం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని "అమరుల దినోత్సవాన్ని" నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టరేట్. బి. రేణుక గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు సత్యాగ్రహం, అహింసా మార్గాలను అనుసరించి భారత స్వతంత్ర ఉద్యమాన్ని సాధించారని పేర్కొన్నారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి సి హెచ్. వెంకటయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింసా మార్గములను యువత అలవర్చుకుంటే ప్రపంచ శాంతి సాధించవచ్చు అని, అలాగే ఆయన జన్మదినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ అహింసా దినోత్సవం గా జరుపుకుంటుందని పేర్కొన్నారు. స్వతంత్ర సాధనలో ఆయన అనుసరించిన మార్గము బ్రిటిష్ వారిని విసిగించి వారికి వారే స్వతంత్రం ఇచ్చి పోయెలా చేసిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టరేట్"డీ. నవీన్, ఐక్యూఏసి. కోఆర్డినేటర్. డాక్టరేట్. పి .జ్యోతి, ఫాతిమా, సంపత్, మున్ని, జీవ వేణి, భాస్కర్, శేఖర్, సుమలత, భావన తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## సోయా రైతులు ఎవరు ఆందోళన చెందకండి



**చివరి ధాన్యం గింజ దాకా కొనుగోలు చేసే బాధ్యత మాది**
**ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**

**జుక్కల్:జనవరి30,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రం మూత పడటంతో మద్నూర్, డోంగ్లీ మండలాలకు చెందిన రైతుల యొక్క సోయాబీన్ పంట దాదాపు 8 వేల క్వింటాళ్ల దాకా మిగిలిపోయింది.అయితే ఇప్పటికే ఈ విషయం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు తెలంగాణ మార్క్ ఫెడ్ చైర్మన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అక్కడితో ఆగకుండా ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరినీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది ఐఏఎస్, కలిసి వినతి పత్రం అందజేసి మిగిలిపోయిన సోయా పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేయగా.వారు సానుకూలంగా స్పందించి ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
కాబట్టి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేసేంత వరకు తాను విశ్రమించబోనని చెప్పారు.ఎమ్మెల్యే గారితో మద్నూర్ పీసీసీ చైర్మన్ శ్రీను పటేల్,డోంగ్లీ మండల అధ్యక్షులు రాజు పటేల్ ఉన్నారు.

## సిర్పూర్(టి) బాలికల గురుకుల వసతి గృహం లో విద్యార్థినులతో కలసి బస చేసిన సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్ల



**సిర్పూర్ టౌన్:**
: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షే మ బాలికల గురుకుల వస తి గృహంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల బస చేయడానికి వచ్చిన తరుణంలో తహ సిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో సత్యనారాయణ,ఎంఈఓ వేణుగోపాల్, మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరు పతి, ప్రిన్సిపాల్ శారద లతో కలిసి వసతి గృహాన్ని సందర్శించి,పరిసరాల పరి శుభ్రత, తరగతి గదులలో జరుగుతున్న విద్యాబోధన స్టాక్ నిల్వలు పరిశీలించా రు.వసతి గృహంలో ఉన్న వివిధ సమస్యలపై విద్యార్థి నులతో చర్చించారు.విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.విద్యా ర్థులు నేర్చుకుంటున్నటు వంటి కంప్యూటర్ తరగతు లు పరిశీలించి కంప్యూటర్ విద్యపై ఉపాధ్యాయుడితో ఆరా తీశారు.తరగతి గది చదువుకుంటున్న విద్యార్థు లకు ఎలక్షన్ కమిషన్ ఎన్ని కల న్యాయమావళి గురిం చి బోధించారు. విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసినా అనంతరం విద్యార్థినుల తో కలిసి హాస్టల్లోనే(బాస) నిద్రపోయారు.ఈ కార్య క్రమంలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఖానాపూర్ మండల్ ప్రెసిడెంట్ గా నాంచారి కుమారస్వామి



**నర్సంపేట: జనవరి 30:** :వరంగల్ జిల్లా. ఖానాపూర్ మండల్ సమాచార హక్కు రక్షణ చట్టం -2005 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమల్ల సుధాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ చిట్టబోయి న విద్యా సాగర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండల్ ప్రెసిడెంట్ గా. నాంచారి కుమార స్వామి ని డివిజన్ అధ్యక్షుడు చె ట్టుపెల్లి విజేందర్, ఉపా ధ్యక్షుడు రొట్టె సురేష్ కలిసి నియమించడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు చెట్టుపెల్లి విజేందర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు - ప్రభుత్వానికి మధ్య వారిదిల పని చేస్తుందని,సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. నూతనంగా ఎంపి కైనా నాంచారి కుమారస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ కి,జిల్లా కమిటీకి, నియోజకవర్గంధన్యవాదాలు తెలియజేస్తూ, సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.

## జిల్లాస్థాయి నిపుణుల బృందం ఓదెల పాఠశాలల సందర్శన



**ఓదెల : జనవరి 30 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పాఠశాలలోఆరుగురు సభ్యులు గల జిల్లాస్థాయి ప్రత్యేక బృందంప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించడం జరిగింది. పాఠశాలల్లో జరిగే ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యుమరసి విధానాన్ని పరిశీలించారు.జిల్లా నుంచి వచ్చిన బృందం అన్ని పాఠశాలలను దర్శించి ఉపాధ్యాయుల పాఠ్య బోధన విన్నారు. అలాగే పాఠశాల విద్యా సంబంధ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే ఆన్ గోయింగ్ ఆక్టివిటీస్ అన్నింటిని చెక్ చేశారు. సక్రమ పనితీరు కనబరిచి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, అంజద్, ప్రవీణ్, సంపత్ రెడ్డి, దేవేందర్, ప్రభాకర్, రవి,వీరి వెంట మండల విద్యాధికారి వై. రమేష్ , ఇద్దరు క్లస్టర్ ప్రధా నోపాధ్యాయులు, బి.సాంబయ్య, వి .పద్మ అలాగే మండల సిఆర్పిలుఓ ంకార్, రాజేందర్ ,తిరు పతి, పాల్గొన్నారు.

## ఆంద్ర ఏ ఎస్ ఐ గా భాస్కర్ రావు బాధ్యతలు



**విజయనగరం జిల్లా మెంటాడ: జనవరి 30,** జి భాస్కర్ రావు బొబ్బిలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీ పై గురువారం ఆంద్ర పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఆంద్ర పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేశానని ఇక్కడ ప్రజలందరూ సుపరిచితులని అందరితో స్నేహపూర్వకంగా ఉండి చట్టపరంగా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై చట్టాలపై అవగాహన కల్పిస్తానని అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు.

## జనవరి 30 జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని పుష్పాంజలి ఘటించిన కొండా సురేఖ



**వరంగల్,:జనవరి 30** జనవరి 30 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని లంగర్ హౌజ్ లోని బాపూఘాట్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. ప్రార్థన, అభ్యర్థన, నిరసన అనే మహాయుధాలతో బ్రిటీష్ వారిని తరిమి కొట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన మహా నాయకుడు గాంధీజీ అని మంత్రి సురేఖ కొనియాడారు. గాంధీజీ సూచించిన శాంతి, అహింసల ఆచరణే మనం గాంధీజీకి ఇచ్చే అసలైన నివాళి అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ ఎస్ చే అమరవీరుల దినోత్సవం



**కుప్పం : జనవరి 30**
:కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలకుల నుండి దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులైన వారి జ్ఞాపకార్థం షహీద్ దివాస్ అనే కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశం అహింసాహిత పోరాటానికి నాయకత్వం వహించిన మహాత్మా గాంధీ జనవరి 30, 1948లో నాథూరామ్ గాడ్సే చే హత్య చేయబడ్డారని వివరించారు. ఈ రోజున భారతదేశం నిస్వార్థ వీరులకు నివాళులు అర్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ కోదండరామయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ మాధవన్, కోఆర్డినేటర్ గంగాధరం, వీఆర్వో ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన శాసనసభ్యులు



**ఓదెల : జనవరి 30 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం, హరిపురం గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుం బాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింత˘కుంట విజయ రమణారావు, వారిలో కాసారపు ఐలయ్య , మల్లయ్య, తదితరుల, కుటుంబాలను స్థానిక నాయకులతో,కలిసి పరామర్శించారు.

## మంచినీళ్లు ఇచ్చి దాహార్తి తీర్చండి మహాప్రభు మాలలమంటూ నిర్లక్ష్యం

**కుప్పం : జనవరి 30, :** మహిళల గోడు వెళ్లబుచ్చుకుంటూ కన్నీళ్లతో న్యాయం చేయమని వేడుకోలు వివరాల్లోకెళితే గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం దండికుప్పం గ్రామపంచాయతీ సంతూరు గ్రామానికి చెందిన సుమారు 10 కుటుంబాల దళిత మాల కులానికి చెందిన వ్యక్తులు చెరువు అంచున ఇళ్ల నిర్మాణం చేసుకొని జీవిస్తున్నారు దీనికి రాజకీయ రంగు పులిమి కొంతమంది మీరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని మీరు చెరువులో ఇల్లు నిర్మించుకున్నారని ఖాళీ చేయాలని నోటీసులు ఇస్తూ వేధిస్తూ అలాగే గత ఎనిమిది రోజుల నుండి చిన్న బిడ్డలు మహిళలు తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని స్థానిక శాంతిపురం మండల అభివృద్ధి అధికారి మండల అభివృద్ధి అధికారి గారికి కన్నీళ్లతో సమస్య చెప్పుకొచ్చారు సానుకూలంగా స్పందించిన మండల అభివృద్ధి అధికారి గారు ప్రజాస్వామ్యంలో అందరికీ తాగునీటి సౌకర్యం కల్పించాలని ఇది రాజ్యాంగం కల్పించిన హక్కుని సాయంత్రం లోపు మీ నీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో అక్కడి నుండి మహిళలు వెనుతిరిగారు. ఈ విషయాన్ని దళిత నేతలు దేవరాజు మాదిగ,



బాల చంద్రబాబు మాల తీవ్రంగా ఖండిస్తూ మొదట తాగునీరు అందించని పంచాయతీ కార్యదర్శి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలని అలాగే భారత రాజ్యాంగంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును ఎవరికైనా వినియోగించుకోవచ్చని కానీ కొంతమంది ఉద్దేశపూర్వకంగా దళిత మాలలకు నీటి వసతిని లేకుండా చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ.. శాంతిపురం మండలంలో ఉన్న అన్ని చెరువుల్లోనూ మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తున్న, చెరువుల్లో ఆక్రమంగా పంటలు పండిస్తున్న పట్టించుకోని అధికారులు కేవలం దళిత మాలలకు మాత్రం ఏ విధంగా నోటీసులు ఇచ్చారు అర్థం కావడం లేదని ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి కుప్పం పిడి గారి దృష్టికి మరియు శాసన మండల పట్టభద్రులు సభ్యులు కంచర్ల శ్రీకాంత్ గారి దృష్టికి తీసుకెళ్తామని అప్పటికి న్యాయం జరిగిన పక్షంలో మండల సచివాలయం ముట్టడిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వినతి పత్రం



**గుర్రంపోడు: జనవరి 30** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అబద్ధపు 420 హామీలతో అదికారం లోకి వచ్చి, 420 రోజులు గడిచిన ఇలాంటి హామీలు అమలు చేయకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉద్యమకారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ మహేష్ మహారాజ్




**గుర్రంపోడు: జనవరి 30 :**నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం జూనూతల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు తప్పకుండా ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నటువంటి జూనూతుల గ్రామంలో కొంతమందికి మాత్రమే ఇండ్లు ఇవ్వడం జరిగింది. మరి కొంతమంది ఇండ్లకు అర్హులైనటువంటి వారికి ఇండ్లు కూడా తక్షణమే నమోదు చేసుకొని సాంక్షన్ చేయాలని ఎంపీడీవో,కలెక్టర్ కు రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీని భయపెట్టిన ఉపేంద్ర.. సొంతగడ్డపై అంతా చూస్తుండగానే..



రంజీ బరిలోకి దిగిన టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ప్రతి మూమెంట్‌ను ఆస్వాదిస్తున్నాడు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఢిల్లీ జట్టులోని ఆటగాళ్లందరితో అతడు ఈజీగా కలసిపోయాడు. సీనియర్లు, జూనియర్లు అనే తేడాల్లేకుండా అందరితో చనువుగా ఉన్నాడు. ఫీల్డింగ్ పొజిషన్స్, బౌలింగ్ చేంజెస్, గేమ్ అవేర్‌నెస్‌తో పాటు వ్యూహాల మార్పులపై ఎప్పటికప్పుడు కెప్టెన్‌తో డిస్కస్ చేస్తూ కనిపించాడు. ఇలా అతడు గ్రౌండ్‌లో జోష్‌గా ఉండటంతో స్టేడియంలోని వేలాది మంది కూడా ఆద్యంతం ఎంజాయ్ చేస్తూ కనిపించారు. దిగ్గజ ఆటగాడి ప్రతి కదలికను ఆస్వాదించారు. అయితే ఓ ఆటగాడు మాత్రం కోహ్లీని భయపెట్టాడు. అతడు ఎవరు? అనేది ఇప్పుడు చూద్దాం..నిలబడి.. కలబడి!13 ఏళ్ల తర్వాత రంజీ బరిలోకి దిగిన కోహ్లీని చూసేందుకు వేలాది మంది అభిమానులు అరుణ్ జైట్లీ స్టేడియానికి తరలివచ్చారు. అతడి ఆరాను సొంత జట్టు ఆటగాళ్లతో పాటు ప్రత్యర్థి రైల్వేస్ క్రికెటర్లూ ఎంజాయ్ చేశారు. అయితే ఓ బ్యాటర్ మాత్రం గేమ్ మీదే ఫోకస్ చేశాడు. కోహ్లీ టీమ్‌కు అడ్డుగా నిలిచాడు. అతడే ఉపేంద్ర యాదవ్. ఈ మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది రైల్వేస్. అయితే 66 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ తరుణంలో క్రీజులోకి అడుగుపెట్టిన ఉపేంద్ర.. 177 బంతుల్లో 95 పరుగుల బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. 10 బౌండరీలు బాదిన ఉపేంద్ర.. 1 సిక్స్ కొట్టాడు. కర్ణ్‌తో కలసి..వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు వెళ్లడంతో ఉపేంద్ర యాదవ్ క్రీజులో నిలదొక్కుకోవడం మీదే ఫోకస్ పెట్టాడు. మరో ఎండ్‌లో ఉన్న కర్ణ్ శర్మ (105 బంతుల్లో 50)తో కలసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఇద్దరూ ఒక్కసారి కుదురుకున్నాక అటాకింగ్ స్టార్ట్ చేశారు. ముఖ్యంగా ఉపేంద్ర ఉతుకుడు మొదలుపెట్టాడు. నవ్‌దీప్ సైనీతో పాటు మోనీ గేర్వాల్, శివమ్ శర్మను టార్గెట్ చేసుకొని భారీ షాట్లు కొట్టాడు. కర్ణ్ కూడా బ్యాట్ ఊపడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తక్కువ సమయంలో వీళ్లిద్దరూ ఔట్ అవడంతో రైల్వేస్ ఇన్నింగ్స్ 241 వద్ద ఆగిపోయింది. ఎంతో మంది యంగ్‌స్టర్స్‌కు ఇన్‌స్పిరేషన్ అయిన కోహ్లీని చూస్తూనే అతడి సొంత గ్రౌండ్‌లో భారీ షాట్లతో చెలరేగాడు ఉపేంద్ర. క్లాసిక్ బ్యాటింగ్‌తో విరాట్‌ను కూడా ఇంప్రెస్ చేశాడు.

# ఎప్పుడూ చూడని రనౌట్.. ఇంతకంటే దురదృష్టవంతుడు ఉండడు



క్రికెట్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు చూసేందుకు అభిమానులు తెగ ఉత్సాహం చూపిస్తుంటారు. ముఖ్యంగా ఆటలో జరిగే ఫన్నీ ఇన్సిడెంట్స్‌పై అందరిలోనూ ఇంట్రెస్ట్ ఎక్కువగా ఉంటుంది. అందుకే క్యాచ్‌లు డ్రాప్ చేసిన వీడియోలు, ఫన్నీ ఔట్లు లాంటివి వైరల్ అవుతుంటాయి. ఇలాంటివి పాకిస్థాన్ ఆటగాళ్లు ఎక్కువగా చేస్తుంటారు. కాబట్టి వాళ్లు ఆడే వీడియోలు బాగా హల్‌చల్ చేస్తుంటాయి. అయితే ఈసారి ఇంగ్లండ్-సౌతాఫ్రికా టీమ్స్ వంతు వచ్చింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ వింత ఘటన చోటుచేసుకుంది. అది చూస్తే నవ్వాగదు.తప్పు లేకున్నా..ఇంగ్లండ్ అండర్ 19- సౌతాఫ్రికా అండర్ 19 జట్లకు మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ బ్యాటర్ వినూత్న రీతిలో ఔట్ అయ్యాడు. ఆర్యన్ సావంత్ అనే బ్యాటర్ కొట్టిన బంతి స్క్వేర్ లెగ్‌లో కాచుకొని ఉన్న ఫీల్డర్ దగ్గరకు వెళ్లింది. అయితే షాట్ బలంగా కొట్టడంతో బంతి ఫీల్డర్ హెల్మెట్‌కు బలంగా తాకింది. ఆ వేగానికి రివర్స్ వచ్చిన బాల్ కాస్తా నేరుగా వెళ్లి స్టంప్స్‌ను పడగొట్టింది. షాట్ కొట్టిన బ్యాటర్.. బంతి ఫీల్డర్‌కు తాకడంతో కాస్త ముందుకు వచ్చి ఏమైందో అని ఆశ్చర్యంగా చూస్తుండగా.. అదే టైమ్‌లో వెనక్కి వచ్చిన బాల్ వికెట్లను పడేసింది. దీంతో అంపైర్ అతడ్ని రనౌట్‌గా ప్రకటించాడు.పాపం.. బ్యాడ్ లక్!బౌలర్‌తో పాటు స్లిప్స్‌లో ఉన్న ఫీల్డర్ అప్పీల్ చేయడంతో అంపైర్ బ్యాటర్‌ను ఔట్‌గా ప్రకటించాడు. ఒకవైపు బ్యాటర్ ఔట్ అయ్యాడనే సంతోషంలో సెలబ్రేట్ చేసుకుంటూనే మరోవైపు బంతి తగిలి కిందపడిన ఫీల్డర్ దగ్గరకు చేరుకున్నారు ఆటగాళ్లు. అతడ్ని సముదాయించారు. అయితే తన తప్పు లేకుండా రనౌట్ అవడంతో బ్యాటర్‌కు ఏం చేయాలో పాలుపోలేదు. అసలు ఎలా ఔట్ అయ్యానా? అంటూ అతడు బిత్తరపోయాడు. ఆ తర్వాత షాక్ నుంచి కోలుకొని పెవిలియన్ దిశగా నిరాశగా నడుస్తూ పోయాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్స్.. ఈ బ్యాటర్ కంటే దురదృష్టవంతుడు ఎవరూ ఉండరని అంటున్నారు. దురదృష్టం ఉంటే అరటి పండు తిన్నా పన్ను విరుగుతుందనే సామెత బహుశా ఇలాంటి వాటిని చూసే వచ్చి పేల్చుతున్నారు.

# జనమా.. బంతిపూల వనమా.. కోహ్లీ క్రేజ్‌కు జస్ట్ ఎగ్జాంపుల్



విరాట్ కోహ్లీ.. ఈ పేరు వింటేనే క్రికెట్ అభిమానులు పులకించిపోతారు. దేశాలకు సంబంధం లేకుండా అతడి బ్యాటింగ్ టాలెంట్‌కు కోట్లాది మంది ఫ్యాన్స్ అయిపోయారు. అతడు బ్యాట్‌తో చేసే విన్యాసాలను చూసి ఫిదా అయిపోయారు. అతడి యాటిట్యూడ్‌కు కూడా ఎంతో మంది అభిమానగణం ఉన్నారు. ప్రపంచంలో ఏ ప్రాంతంలో కోహ్లీ ఆడుతున్నా చూసేందుకు వేలాదిగా జనాలు స్టేడియాలకు కదులుతారు. అలాంటిది సొంత గడ్డపై అదీ 13 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్నాడంటే క్రేజ్ ఏ రేంజ్‌లో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అదే జరిగింది. జనమా? బంతిపూల వనమా? అనే స్థాయిలో అభినవ క్రికెట్ దేవుడ్ని చూసేందుకు మైదానానికి అశేష స్థాయిలో తరలివచ్చారు ప్రేక్షకులు.వేలాదిగా క్యూ!రంజీ ట్రోఫీ-2025లో భాగంగా రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగాడు కోహ్లీ. అరుణ్ జైట్లీ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో విరాట్ ఆడుతున్నాడని తెలిసి అభిమానులు వేలాదిగా స్టేడియానికి వచ్చారు. మ్యాచ్ ఆరంభానికి ముందే గేట్ల వద్ద భారీగా జనం గుమిగూడారు. స్కూల్ పిల్లల నుంచి యువకులు, పెద్దల వరకు అందరూ ఎప్పుడెప్పుడు విరాట్‌ను చూద్దామనే కుతూహలంతో వచ్చారు. ఉచిత టికెట్లు ఇవ్వడంతో పనులు మానుకొని మరీ కోహ్లీ ఆట చూసేందుకు స్టేడియం ముందు క్యూ కట్టారు. దాదాపు 2 కిలో మీటర్ల మేర ఉన్న లైన్ చూసి అంతా షాక్ అయ్యారు.పారామిలటరీ పహారా!కోహ్లీ మ్యాచ్‌కు సుమారుగా 16 వేల మంది వరకు జనం హాజరైనట్లు తెలుస్తోంది. రద్దీని కంట్రోల్ చేయడంలో స్టేడియం నిర్వాహకులు తడబడటంతో పారామిలటరీ బలగాలు ఎంట్రీ ఇచ్చాయి. బలగాలు స్టేడియం లోపల తిరుగుతున్న ఫొటోలు, పిల్లలు గేట్ల ముందు క్యూ కట్టిన వీడియోలు, కదిలొచ్చిన అభిమాన సంద్రంతో అరుణ్ జైట్లీ స్టేడియం బంతిపూల వనాన్ని తలపిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీన్ని చూసిన నెటిజన్స్.. కోహ్లీ మాస్ క్రేజ్‌కు ఇది జస్ట్ మచ్చుతునక అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన రైల్వేస్ ప్రస్తుతం నష్టానికిపరుగులతో ఉంది.

# 'బ్లాక్ బడ్జెట్' గురించి తెలుసా మీకు.. ఎప్పుడు ప్రవేశపెట్టారంటే..




1971లో జరిగిన ఇండియా-పాకిస్తాన్ యుద్ధం తరువాత భారత ఆర్థిక వ్యవస్థ పెద్ద ఎత్తున ఒత్తిడిని ఎదుర్కొంది. ఆ యుద్ధం ప్రభుత్వ ఖజానాను క్షీణింపచేసింది. దీంతోపాటు దేశం కరువు, ప్రకృతి వైపరీత్యాలను కూడా ఎదుర్కొంది. ఈ పరిణా మాలు వ్యవసాయ ఉత్పత్తిని తీవ్రంగా ప్రభావితం చేశాయి .పంటల కొరత కారణంగా దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. ఇది సమృద్ధిని తగ్గించి, భారత ఆర్థిక వ్యవస్థకు మరింత ఒత్తిడిని తెచ్చాయి. ఇదే సందర్భంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 197374 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో రూ. 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ప్రకటించడంతో ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితిగా మారింది. అప్పట్లో ఈ మొత్తం చాలా పెద్దదని చెప్పవచ్చు.కీలక నిర్ణయాలుబడ్జెట్ ప్రసంగంలో చవాన్ కరువు వల్ల దేశ ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని చెప్పారు. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోవడం, తద్వారా బడ్జెట్ లోటు పెరగడం జరిగిందని ఆయన అన్నారు. కరువు, ద్రవ్య లోటు ప్రభావం వల్ల దేశ ఆర్థిక విధానాలు మరింత ఇబ్బందుల్లో పడ్డాయి. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాల జాతీయీకరణకు రూ. 56 కోట్ల కేటాయింపు ప్రకటించింది.దేశ ఆర్థిక విధానాలపై ప్రభావం..బొగ్గు గనులను జాతీయం చేయడం ద్వారా దేశంలో ఇంధన రంగం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక విధానాలపై భారీ ప్రభావాన్ని చూపించాయి. అందుకే దీనిని 'బ్లాక్ బడ్జెట్' అని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అన్నారు.

# తిలక్ ఏ 2 ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్



**దుబాయ్ :** టీమిండియా యువ సంచలనం తిలక్ వర్మ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఇక మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఏకంగా 25 స్థానాలు ఎగబాకాడు. హైదరాబాద్ బ్యాటర్ తిలక్..ఇంగ్లండ్‌తో ప్రస్తుత టీ20 సిరీస్ రెండో మ్యాచ్‌లో (72 నాటౌట్) అదరగొట్టాడు. దాంతో బుధవారంనాటి తాజా ర్యాంకింగ్స్‌లో అతడు 832 పాయింట్లతో రెండో స్థానం కైవసం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ హెడ్ (855) కేవలం 23 పాయింట్ల ఆధిక్యంతో టాప్‌లో నిలిచాడు. తిలక్ తాజా ఫామ్‌ను బట్టిచూస్తే..రాబోయే ర్యాంకుల్లో అతడు టాప్‌నకు చేరే అవకాశాలు లేకపోలేదు. అదే జరిగితే పిన్న వయస్సులో 'టాపర్'గా నిలిచిన రికార్డు కూడా వర్మ (22 ఏళ్లు)కు లభిస్తుంది. ప్రస్తుతం ఈ రికార్డు బాబర్ ఆజమ్ (23 ఏళ్ల 105 రోజులు) పేరిట ఉంది.తాజా రేటింగ్ పాయింట్లతో తిలక్..అత్యధిక పాయింట్లు పొందిన నాలుగో భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు సూర్యకుమార్, విరాట్, కేఎల్ రాహుల్ ఈ జాబితాలో ఉన్నారు. ఇంగ్లండ్‌తో మూడో టీ20లో (5/24) ఐదు వికెట్లతో అదరగొట్టిన వరుణ్ చక్రవర్తి (666 పాయింట్లు) ఐదో ర్యాంక్‌కు చేరాడు.

# హక్కుల కోసం ఆటతోనే ధిక్కారం!



**మెల్‌బోర్న్:** అఫ్ఘానిస్థాన్ క్రికెట్‌లో చారిత్రక ఘట్టం చోటు చేసుకోనుంది. మహిళల హక్కులను కాలరాస్తున్న తాలిబన్ల ఛాందస భావాలను నిగ్గదీసే ఉద్యమం అంతర్జాతీయ వేదికగా ఉవ్వెత్తున ఎగసిపడనుంది. స్వేచ్ఛ కోసం.. క్రికెట్‌పై ఉన్న ప్రేమ కోసం.. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరిహద్దులు దాటిన అఫ్ఘాన్ మహిళలు దాదాపు మూడేళ్ల తర్వాత జట్టుగా బరిలోకి దిగనున్నారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో గురువారం 'విథౌట్ బోర్డర్స్ లెవెన్'తో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో అఫ్ఘాన్ మహిళల జట్టు బరిలోకి దిగనుంది. ఇది కేవలం క్రికెట్ మ్యాచ్ కాదు. తమ హక్కులు.. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం అఫ్ఘాన్ మహిళలు చేస్తున్న పోరాటం. ఆడవాళ్లు బయటకు రాకుండా, చదువుకోకుండా అణచి వేస్తున్న తాలిబన్ పాలకులను నిలదీస్తున్న ధీర వనితల పోరాటం. ప్రాణాలు పోతాయనే హెచ్చరికలు వచ్చినా.. అఫ్ఘాన్‌మహిళా క్రికెటర్లు అదరలేదు.. బెదరలేదు. కోటి ఆశలతో కొంగొత్త జీవితాన్ని కోరుకొంటున్న ఈ అమ్మాయిలు.. అగచాట్లు అనుభవిస్తున్న సదరు అఫ్ఘాన్ మహిళలకు గొంతుక కావాలనుకొన్నారు.వీరందరికీ ఆదర్శం, మార్గదర్శి ఫిరోజా అమీరి. ఆశ్రయం కోసం పలుదేశాలను అభ్యర్థించిన అమీరికి ఆస్ట్రేలియా సాయం చేసింది. అయితే, తనతోపాటు తన టీమ్ కూడా రావాలని ఆమె చేసిన పోరాటం ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపింది. 2021లో అఫ్ఘాన్ క్రికెట్ బోర్డు 21 మందికి కాంట్రాక్ట్‌లు ఇచ్చింది. అయితే, పాలన తాలిబన్ల చేతిలోకి వెళ్లడంతో వారందరూ చెల్లాచెదురయ్యారు. అమీరి వారిని సంఘటితం చేసి ఆస్ట్రేలియాలో ఆశ్రయం పొందేలా చేసింది. ఇప్పటి వరకూ వివిధ క్లబ్‌లకు ఆడుతూ ఉన్న వీరు.. మూడేళ్ల తర్వాత అఫ్ఘాన్ మహిళల క్రికెట్ జట్టుగా బరిలోకి దిగనున్నారు. 'మాకందరికీ ఈ రోజు ఎంతో ప్రత్యేకం. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దేశాన్ని వీడాం. మళ్లీ ఇప్పుడు అందరం ఒక్కటయ్యాం' అని అమీరి భావోద్వేగంతో చెప్పింది. అఫ్ఘాన్ మహిళల విద్య, క్రీడలు, భవిష్యత్తుకు ఈ మ్యాచ్ దారులు తెరుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేసింది.

# జియో సిమ్ వాడుతున్నారా.. ఆ రెండు ప్లాన్స్ గోవిందా




ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో కీలక నిర్ణయం తీసుకొంది. ప్రస్తుతం అమలు చేస్తున్న రెండు ప్రీపెయిడ్ ప్లాన్లను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా ప్యాకేజీలు తీసుకురావాలంటూ టెలికాం సంస్థలకు ట్రాయ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కొత్త ప్లాన్లను జియో తీసుకు వచ్చింది. అదే సమయంలో పాత ప్లాన్లను తీసి వేసింది.ఇప్పటి వరకు అందిస్తున్న రూ.189, రూ. 479 రీఛార్జి ప్లాన్లను తన వెబ్ సైట్ నుంచి తొలగించింది. తక్కువ డేటా, ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు కావాలనుకే యూజర్ల కోసం జియో గతంలో ఈ ప్లాన్లను అందుబాటులోకి తీసుకు వచ్చింది. రూ. 189 ప్లాన్ కింద 28 రోజులు వ్యాలిడిటీ ఉండగా... రూ. 479 ప్లాన్ కింద 84 రోజుల వ్యాలిడిటీ ఉండేది.అయితే ట్రాయ్ ఆదేశాలకు అనుగుణంగా.. రెండు వాయిస్ ఓన్లీ ప్లాన్లను ఇటీవల జియో ప్రవేశపెట్టింది. 84 రోజుల వ్యాలిడీటితో రూ. 458 ప్లాన్‌తోపాటు 365 రోజుల వ్యాలిడీటితో రూ. 1958 ప్లాన్ తీసుకువ వచ్చింది. వీటికి జియో టీవీ, సినిమా, క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్ సదుపాయాలను కలిపింది.ధరలు అధికంగా ఉన్నాయంటూ ట్రాయ్ పేర్కొన్న నేపథ్యంలో ఈ ప్రయోజనాలను అలాగే ఉంచుతూ ప్లాన్ ధరలను మాత్రం తగ్గించింది. దీంతో 458 ప్లాన్‌ను.. రూ. 448కు, అలాగే 1958 ప్లాన్‌ను 1748కి తగ్గించింది. ఆ క్రమంలో వాల్యూ ప్లాన్లను తొలగించింది.

# అమెరికా వడ్డీ రేట్లు యధాతథం.. వరుసగా మూడో రోజూ లాభాలే..



అంచనాలకు అనుగుణంగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను యధాతథంగానే కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. మరోవైపు శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెటబోతోంది. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కాస్త ఒడిదుడుకులకు లోనయ్యాయి. రోజంతా లాభనష్టాలతో దోబూచులాడాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు మాత్రం ఫ్లాట్‌గా క్లోజ్ అయ్యాయి. చివరకు మాత్రం సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతోనే రోజును ముగించాయి. వరుసగా మూడో రోజు కూడా సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతోనే రోజును ముగించాయి. బుధవారం ముగింపు (76, 532)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 65 పాయింట్ల స్వల్ప లాభంతో మొదలైన సెన్సెక్స్ ఉదయమంతా ఒడిదుడుకుల్లోనే కొనసాగింది. లాభనష్టాలతో దోబూచులాడింది. మధ్యాహ్నం సమయంలో 400 పాయింట్లకు పైగా లాభపడి 76,962 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడే గరిష్టం నుంచి ఏకంగా 500 పాయిట్లు కోల్పోయి 76, 401 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 226 పాయింట్ల లాభంతో 76, 759 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 86 పాయింట్ల లాభంతో 23, 249 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో లారస్ ల్యాబ్స్, ఎస్ఆర్ఎఫ్, గ్రాన్యుయల్స్ ఇండియా, కేపీఐటీ టెక్నాలజీస్ షేర్లు లాభాలను ఆర్జించాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాని హాయ్ నాన్న సినిమాపై కాపీ ఆరోపణలు.. కన్నడ నిర్మాత ఏమన్నాడంటే..?


నాని వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచింది హాయ్ నాన్న శౌర్యువ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. 2023 డిసెంబర్ 7న విడుదలైన ఈ మూవీ పలు విభాగాల్లో అవార్డులు కూడా అందుకుంది. అయితే తాజాగా హాయ్ నాన్న కాపీ రైట్ చిక్కుల్లో పడింది.అవనే శ్రీమన్నారాయణ, కిర్రిక్ పార్టీ లాంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించిన కన్నడ నిర్మాత పుష్కర మల్లిఖార్జునయ్య హాయ్ నాన్న మూవీపై కాపీ ఆరోపణలు చేశారు. హాయ్ నాన్న సినిమా తాను తెరకెక్కించిన 2020 కోవిడ్ టైంలో విడుదలైన కన్నడ చిత్రం భీమసేన నల మహారాజుకు కాపీ అని




ఆరోపించారు. హాయ్ నాన్న మేకర్స్ అధికారికంగా రీమేక్ రైట్స్‌కు సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండా సినిమా తెలుగులో రీమేక్ చేశారని పేర్కొన్నారు. మరి కన్నడ నిర్మాత ఆరోపణల నేపథ్యంలో నాని అండ్ శౌర్యువ్ టీం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కన్నడ చిత్రంలో హీరో తన లవ్ స్టోరీని చెప్పేందుకు హీరోయిన్‌ను రిసార్ట్‌కు పిలుస్తాడు. కథలో ఓ చిన్నారి కూడా ఉంటుంది. కొంచెం ఇదే తరహా లైన్ హాయ్ నాన్నలో కూడా కనిపించగా.. ఇందులో సన్నివేశాలను కొంచెం డిఫరెంట్ సెటప్‌లో చూపించినట్టు గమనించవచ్చు.

# ఒకే టైటిల్‌తో గందరగోళం.. పరాశక్తి టైటిల్ విషయంలో శివకార్తికేయన్, విజయ్ ఆంటోనీలో ఎవరు తగ్గేనో..?

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఒకే టైటిల్‌తో సినిమాలు రావడం కొత్తేమీ కాదు. కొన్ని సార్లు మాత్రం టైటిల్స్ విషయంలో సమస్య ఉండదు.. అయితే అప్పుడప్పుడు మాత్రం వార్తల్లో నిలుస్తూ చర్చకు తెరలేపుతాయి. ఇంతకీ ఈ టాపిక్ ఎందుకు వచ్చిందంటే.. ? తాజాగా ఇద్దరు హీరోలు ఓ టైటిల్‌తో సినిమాలతో రావడం ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది.డిఫరెంట్ స్టోరీలతో ప్రేక్షకుల ముందుకొస్తుంటాడు బిచ్చగాడు ఫేం విజయ్ ఆంటోని . ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న 25వ చిత్రం 'పరాశక్తి' అరుణ్ ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు.అమరన్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ నటుడు శివ కార్తికేయన్ ఆకాశం నీ హద్దురా ఫేం డైరెక్టర్ సుధా కొంగర తెరకెక్కుతున్న చిత్రం ఎస్‌కే 25 చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి కూడా పరాశక్తి టైటిల్ ఫిక్స్ చేయగా.. టైటిల్ అనౌన్స్‌మెంట్ టీజర్ కూడా విడుదల చేశారు.అయితే విజయ్ ఆంటోనీ తమిళ్‌లో ఒక టైటిల్ పెట్టి.. తెలుగు సహా ఇతర భాషల్లో పరాశక్తి టైటిల్ పెట్టడం.. రెండు సినిమాల ప్రకటన కూడా ఒకే రోజు ఉండటంతో సర్వత్రా చర్చనీయాంశమైంది. సౌత్ సినిమా ఛాంబర్‌లో ఎప్పుడో పరాశక్తి టైటిల్‌ను రిజిస్టర్ చేయించానని విజయ్ ఆంటోనీ ఓ నోట్ విడుదల చేశాడు. మరో వైపు తాము




పరాశక్తి టైటిల్‌ను ఏవీఎం నిర్మాణ సంస్థ నుంచి తీసుకున్నట్టు సుధా కొంగర టీం ప్రకటించింది.మిగితా భాషల మాట అటుంచితే తెలుగు వెర్షన్‌లో మాత్రం సేమ్ టైటిల్ పెట్టడం గందరగోళం నెలకొంది. మరి ఈ రెండు సినిమాలు ఇదే టైటిల్‌తో విడుదలవుతాయా..? లేదంటే ఎవరైనా తగ్గుతారా..? అనేది చూడాల్సి ఉంది.

# సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా.. కానీ ఆ వార్తలు అబద్ధం.. పుకార్లపై రాంగోపాల్ వర్మ

రీసెంట్‌గా సత్య సినిమా చూసినప్పుడు కన్నీళ్లొచ్చాయని, తాను ప్రేక్షకుల నమ్మకాన్ని కోల్పోయానని.. ఇక నుంచి తన స్థాయి ప్రమాణాలతో సినిమాలు చేస్తానని ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ ప్రతిజ్ఞ చేశాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో 'సిండికేట్' పేరుతో రామ్‌గోపాల్‌వర్మ కొత్త చిత్రాన్ని కూడా ప్రకటించేసి అందరినీ షాక్‌కు గురి చేశాడు.అయితే అమితాబ్ బచ్చన్, వెంకటేశ్, ఫహద్ ఫాసిల్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ విషయంలో వివాదాస్పద ఫిల్మ్ క్రిటిక్ కమల్ ఆర్ ఖాన్ స్టేట్‌మెంట్‌పై స్పష్టత ఇచ్చాడు వర్మ. అవును.. నిజమే నేను సిండికేట్‌పై వర్క్ చేస్తున్నా. కానీ ప్రొడక్షన్ హౌస్, నటీనటులకు సంబంధించి వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం..అని ట్వీట్ చేశాడు.'అత్యంత భయంకరమైన జంతువు ఒక్క మనిషి మాత్రమే' అనే పాయింట్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు ప్రకటించి హాట్ టాపిక్‌గా నిలిచాడు.ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించనున్నట్టు వార్తలు వస్తుండగా.. త్వరలోనే వర్మ కాంపౌండ్ నుంచి స్పష్టత వచ్చే అవకాశాలున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.



# స్టార్ యాక్టర్ చేతికి అనుపమ పరమేశ్వరన్ పరదా థియాట్రికల్ రైట్స్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా' మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది.కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హెూంబ్యానర్



వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు.మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.అనుపమ, దర్శన కేరళ నటీమణులు కావడం.. దుల్కర్ సల్మాన్‌కు కూడా హెూం స్టేట్ కావడంతో మలయాళంలో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో లేదు.

# బాయ్స్ తర్వాత మళ్లీ.. లీడ్ యాక్టర్‌గా మ్యూజిక్ డైరెక్టర్ థమన్



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన బాయ్స్ సినిమాతో యాక్టర్‌గా తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సిద్దార్థ్, జెనీలియా కాంబోలో వచ్చిన ఈ చిత్రంలో మ్యూజిక్ బ్యాండ్ టీంలో ఒకడిగా నటించాడు థమన్. అయితే ఆ తర్వాత కంపోజర్‌గా మాత్రమే సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని సాగిస్తున్నాడు.ప్రస్తుతం ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాప్ కంపోజర్లలో ఒకడిగా నిలిచానడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ స్టార్ కంపోజర్ మళ్లీ నటుడిగా మారబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం అధర్వ వన్ ఆఫ్ ది కీ రోల్‌లో నటిస్తోన్న ఓ తమిళ చిత్రంలో ఎస్ థమన్ లీడ్ యాక్టర్‌గా కనిపించబోతున్నాడట.దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్‌లో కథనాలు హల్ చల్ చేస్తున్నాయి. మరి ఇదే నిజమైతే థమన్ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడనేది అంతటా ఆసక్తికరంగా మారింది. ఇటీవలే గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు థమన్. ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోలేకపోయినా మ్యూజిక్ పరంగా మంచి మార్కులు పడ్డాయి.ప్రస్తుతం ప్రభాస్‌తో రాజాసాబ్, పవన్ కల్యాణ్‌తో ఓజీ సినిమాలు చేస్తున్నాడు థమన్. అఖండ 2 కూడా లైన్‌లో ఉంది.

# హరిహరవీరమల్లుతో స్టెప్పులు.. పవన్ కల్యాణ్‌తో డ్యాన్స్ చేసే టాలీవుడ్ భామలు వీళ్లే..!




టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు.ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది.అంతేకాదు ఇప్పటికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్ మరోసారి ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబోతున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని సమాచారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.హరిహరవీరమల్లులో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఇప్పుడు వాళ్లకు అవసరం.. బాలీవుడ్‌పై రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో చాలా కాలం బాలీవుడ్‌దే హవా నడిచిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే రాను రాను హిందీ సినిమాల హవా తగ్గిపోయి దక్షిణాది చిత్రాల ఇమేజ్ పెరిగిపోయింది. ఇప్పుడు హిందీ సినిమాలో సౌతిండియన్ యాక్టర్లున్నారంటే క్రేజ్ అమాంతం పెరిగిపోతుందంటే.. దక్షిణాది యాక్టర్లు ఎలాంటి ప్రభావం చూపించారో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయం గురించి చిట్‌చాట్‌లో మాట్లాడింది రెజీనా కసాండ్రా మగిజ్ తిరునేని డైరెక్షన్‌లో అజిత్ కుమార్ నటిస్తోన్న పట్టుదలలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది రెజీనా. ప్రస్తుత పరిస్థితుల గురించి రెజీనా మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో గతంలో క్లిష్ట పరిస్థితులుండేవి. సౌతిండియన్ యాక్టర్లకు అక్కడ అవకాశాలు దొరకడం కష్టంగా ఉండేది. అప్పట్లో మీరు సౌత్ నుంచి వచ్చారని తెలిస్తే అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. దీనికి భాషాపరమైన ఇబ్బందుకు కూడా కారణం కావొచ్చు. కానీ కరోనా తర్వాత ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి. సౌతిండియా యాక్టర్లకు వాళ్లు కూడా అవకాశాలిస్తున్నారు. తమ సినిమాలకు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరవేయాలంటే దక్షిణాది నటీనటులను ఎంపిక చేయడం తప్పనిసరైందంటూ చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను హిందీ సినిమాకు సైన్ చేశానని.. త్వరలోనే వివరాలు కూడా షేర్ చేసుకుంటానంది. పట్టుదల సినిమాలో నాది పాజిటివ్ రోల్ లేదా నెగెటివ్ రోల్ అని మాట్లాడుకుంటున్నారు. ప్రేక్షకులకు నా పాత్ర గురించి ఆ విధంగా నచ్చిందని పేర్కొంది.

# సికిందర్ కాంబినేషన్ రిపీట్.. సల్మాన్‌ఖాన్‌తో వన్స్‌మోర్ అంటున్న రష్మికమందన్నా



గతేడాది పుష్ప 2 ది రూల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. ఈ భామ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఇప్పటికే ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్‌నటిస్తోన్న సికిందర్ సినిమాలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.కాగా ఈ భామ మరోసారి సల్లూభాయ్‌తో రొమాన్స్ చేయబోతుందన్న క్రేజీ వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో రాబోతున్న చిత్రం అట్లీ 6 సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీలో కూడా రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందని, దీనికి సంబంధించి సైన్ కూడా చేసిందని బీటౌన్ సర్కిల్ టాక్.ఇదే నిజమైతే మరి అట్లీ రష్మికను సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ఒక సినిమా విడుదల కాకముందే మరో ఒకే స్టార్ హీరో మరో సినిమాకు సంతకం చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక మందన్నా.ప్రస్తుతం రష్మిక మందన్నా విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఛావా చిత్రంలో నటిస్తోంది. మరోవైపు శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861